జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 29 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



### 10,350 మెట్రిక్ టన్నుల యూరియా
## నేడు గంగవరం పోర్టులో
# దిగుమతి

- యూరియా సరఫరాపై కేంద్రానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- జిల్లాలకు యుద్ధప్రాతిపదికన పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ కమిషనర్ డిల్లీ రావుకు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు
- సెప్టెంబర్ నెల మొదటి వారంలో కాకినాడ పోర్ట్ కు సుమారు మరొక 25000 మెట్రిక్ టన్నుల యూరియాకు తక్కువ కాకుండా సరఫరాకు కేంద్రం హామీ ఇచ్చింది


## రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి
# ఫ్యామిలీ కార్డు



- "కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి
- ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి
- ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు
- అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం.

**అమరావతి**

ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సమీక్షలో నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. "కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు.



## 50 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

- ట్రక్కుల్లో కుళ్లిపోతున్న 50 కోట్ల ఖరీదైన యాపిల్స్
- వర్షాలు, కొండచరియలు విరిగిపడడం వల్ల హిమాచల్ ప్రదేశ్‌లో పరిస్థితి దారుణం
- వేల సంఖ్యలో రోడ్డుపై వాహనాలు
- కీలకమైన నిత్యావసరాలు తీసుకెళ్తున్న ట్రక్కులు చాలా రోజుల నుంచి కదలడం లేదు
- దీంతో ఢిల్లీ, ఎన్సీఆర ప్రాంతానికి సరఫరా దెబ్బతిన్నది
- చండీఘడ్-మనాలీ హైవేపై పలు ప్రాంతాల్లో రోడ్డు బ్లాక్

## వాణిజ్యం ఇప్పుడో ఆయుధం

- టారిఫ్‌లపై రఘురాం రాజన్ కీలక వ్యాఖ్యలు
- "టారిఫ్‌ల భారం భారత్‌కు ఓ మేలుకొలుపు లాంటిది
- ఏ దేశంపైనా విస్తృతంగా ఆధారపడకూడదు
- యూఎస్‌తో వాణిజ్యం కొనసాగిస్తూనే ఐరోపా, ఆఫ్రికా వంటి దేశాలపైనా దృష్టి సారించాలి



## ఫ్రీ బస్సు పేరిట
# ఘరానా మోసం



- చంద్రబాబుపై వైఎస్ జగన్ ఆగ్రహం
- 'చంద్రబాబు మీ మోసాలతో అక్క చెల్లెమ్మలకూ వెన్నుపోటు పొడిచారు
- మహిళలకు ఫ్రీ బస్సు పేరిట హామీ ఇచ్చి, ఆ చిన్నహామీని కూడా మీరు మహిళలకు చెప్పినట్టుగా అమలు చేయడం లేదు
- ఎన్నికలకు ముందు సూపర్-6, సూపర్ -7 అంటూ అద్భుత సన్నివేశాలతో సినిమాలు, సీరియళ్లను మించి వీడియో ప్రకటనలతో మహిళలందర్నీ నమ్మించారు.
- అధికారంలోకి వస్తే.. జూన్ నుంచే హామీలు అమలు చేస్తామని ఇంటింటా బాండ్లు పంచి, 14 నెలలపాటు ఆ ఊసే ఎత్తలేదు.

**తాడేపల్లి**

సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు చేస్తున్న మోసాలపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు మీ మోసాలతో అక్క చెల్లెమ్మలకూ వెన్నుపోటు పొడిచారు. మహిళలకు ఫ్రీ బస్సు పేరిట హామీ ఇచ్చి, ఆ చిన్నహామీని కూడా మీరు మహిళలకు చెప్పినట్టుగా అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. 'చంద్రబాబు మీ మోసాలతో అక్క చెల్లెమ్మలకూ వెన్నుపోటు పొడిచారు. మహిళలకు ఫ్రీ బస్సు పేరిట హామీ ఇచ్చి, ఆ చిన్నహామీని కూడా మీరు మహిళలకు చెప్పినట్టుగా అమలు చేయడం లేదు. ఎన్నికలకు ముందు సూపర్-6, సూపర్ -7 అంటూ అద్భుత సన్నివేశాలతో సినిమాలు, సీరియళ్లను మించి వీడియో ప్రకటనలతో మహిళలందర్నీ నమ్మించారు. అధికారంలోకి వస్తే.. జూన్ నుంచే హామీలు అమలు చేస్తామని ఇంటింటా బాండ్లు పంచి, 14 నెలలపాటు ఆ ఊసే ఎత్తలేదు. తీరా ఇప్పుడు అతిచిన్న హామీ అయిన ఉచిత బస్సు ప్రయాణంకూడా, అన్ని బస్సుల్లో కాదు, కొన్ని బస్సుల్లోనే ఉచితం అంటున్నారు. ఆ కొన్ని బస్సుల్లో కూడా సవాలక్ష ఆంక్షలు పెట్టారు. రాష్ట్రం అంతా కాదు, కొన్ని చోట్లకే అంటున్నారు. ఆర్టీసీలో 16 కేటగిరీ బస్సులు ఉంటే అందులో కేవలం 5 రకాల బస్సుల్లోనే, మొత్తంగా 11,256

- మిగతా3లో



## చైనా పర్యటనకు ప్రధాని మోదీ

- జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం
- టియాంజిన్ లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు.
- తొలిరోజు అంటే ఆగస్టు 31న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మోదీ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడి
- ప్రధాని మోదీ చైనాలో పర్యటించడం ఏడేళ్లలో ఇదే తొలిసారి.

### పండుగలాంటి వార్త..
## త్వరలో జిల్లా కమిటీల ప్రకటన

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కమిటీలను త్వరలో ప్రకటిస్తామని... రాష్ట్ర కమిటీ కూర్పుపై కసరత్తు చేస్తున్నామని ప్రకటించారు. పెన్షన్లు తెచ్చింది, పెంచింది మనమేనని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు. రూ.500 ఉన్న దివ్యాంగుల పెన్షన్లను... రూ.6 వేలు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు ఇస్తుంది మనమేనని ఉద్ఘాటించారు. మాట్లాడటానికే అర్హత లేని పార్టీ మన ప్రభుత్వాన్ని

- మిగతా3లో



## ఆన్‌లైన్ గేమింగ్ చట్టానికి 30న తొలి పరీక్ష!

- ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ తీవ్ర ఆందోళన, ప్రతిపక్షాల అభ్యంతరాలను పట్టించుకోకుండా ఆన్‌లైన్ గేమింగ్ నిషేధ చట్టాన్ని తీసుకొచ్చింది కేంద్రం
- అయితే ఈ చట్టానికి న్యాయస్థానంలో తొలి పరీక్ష ఎదురుకాబోతోంది
- డబ్బు ప్రమేయం లేని ఈ-స్పోర్ట్స్‌కు మాత్రమే చట్టబద్ధత ఉంటుంది
- మానసికోల్లాసం, నైపుణ్యాభివృద్ధి కోసం సోషల్, ఎడ్యుకేషన్ గేమ్స్‌ను ఆడుకోవచ్చు.




## అధికారులు క్షేత్రస్థాయిలో
# అందుబాటులో ఉండాలి

- కృష్ణా పరివాహకంతో పాటు లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి
- సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలి
- అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష



**అమరావతి**

బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీ వ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. కృష్ణా పరివాహకంతో పాటు లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదకర హోర్డింగులు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలన్నారు. మరోవైపు విద్యుత్ అధికారులతో ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలతో విద్యుత్

- మిగతా3లో

# చైనా పర్యటనకు ప్రధాని మోదీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల చివర్లో చైనా పర్యటనకు వెళ్లనున్న విషయం తెలిసిందే. 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్ లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ పర్యటన సందర్భంగా తొలిరోజు అంటే ఆగస్టు 31న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మోదీ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, ప్రధాని మోదీ చైనాలో పర్యటించడం ఏడేళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు 2019లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆ తర్వాత నిరుడు అక్టోబర్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యాక ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ జరిగింది. నేరుగా విమాన సర్వీసులు, కైలాస్ మానసరోవర్ యాత్రను పునరుద్ధరించేందుకు ఈ సంవత్సరం జూన్‌లో ఇరు దేశాలు అంగీకరించాయి. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల వేళ మోదీ చైనా పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా మధ్య, పశ్చిమ, దక్షిణ, ఆగ్నేయాసియా దేశాలకు చెందిన దాదాపు 20 మందికిపైగా ప్రపంచ నాయకులకు ఈ ఎస్‌సీఓ సమ్మిట్‌లో పాల్గొనేందుకు ఆహ్వానం అందింది. సదస్సు సందర్భంగా మోదీతోపాటు రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రెడ్‌కార్పెట్ వేసి స్వయంగా ఆహ్వానించనున్నారట. ఇక చైనా పర్యటనకు ముందు ప్రధాని మోదీ జపాన్ వెళ్లనున్నారు. ఈ నెల 30న జపాన్‌లో పర్యటించిన అనంతరం రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని చైనా వెళ్తారు.



## ఆన్‌లైన్ గేమింగ్ చట్టానికి 30న తొలి పరీక్ష!

**బెంగళూరు:** దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తూ తెచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ %డ% రెగ్యులేషన్ చట్టం 2025పై ప్రముఖ ఆన్‌లైన్ గేమింగ్ సంస్థ %ూ%23 కోర్టుకెక్కింది. అత్యవసర విచారించాలన్న సీనియర్ అడ్వకేట్లు ఆర్యామా సుందరం, ధ్యాన్ చిన్నప్పల విజ్ఞప్తిని కర్ణాటక హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఆగష్టు 30న ఈ పిటిషన్‌ను విచారించనుంది. ఈ చట్టం ప్రకారం, నైపుణ్యమా.. అదృష్టమా అనే తేడాల్లేకుండా డబ్బుతో ఆడే అన్ని రకాల ఆన్‌లైన్ గేమ్స్‌ను కేంద్రం నిషేధించింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చివరిరోజే ఈ కీలక బిల్లుకు క్లియరెన్స్ లభించగా.. ఆమరుసటిరోజే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బిల్లుకు ఆమోద ముద్ర వేయడంతో చట్టంగా మారింది. మరోవైపు ఈ చట్టం కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్, ఈ-గేమింగ్ ఫెడరేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్ ప్రతినిధులు మొదటి నుంచి మొత్తుకుంటున్నారు. గేమింగ్‌పై నిషేధం విధించేకంటే.. నియంత్రణ చేయాలని సూచిస్తూ లేఖ రాసినా కేంద్రం పట్టించుకోలేదు. జాతీయ భద్రతకు, ప్రజా ఆరోగ్యానికి ముప్పు ఉందంటూ నిషేధ చట్టాన్ని హడావిడిగానే అమల్లోకి తెచ్చింది. అయితే.. ఈ చట్టం నైపుణ్య ఆధారిత ఆన్‌లైన్ గేమ్స్‌ను కూడా నేరంగా పరిగణించడం ద్వారా బహుళ కంపెనీలు ఒక్కరాత్రిలో మూతపడే ప్రమాదం ఉందని 23 అంటోంది. ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ ఆ పిటిషన్ సారాంశాన్ని ఉటంకిస్తూ.. ఈ చట్టం (రాష్ట్ర పితృత్వ ధోరణి) ఉత్పత్తిగా పేర్కొంది. నైపుణ్య గేమ్స్‌కు వర్తింపజేస్తున్న తరుణంలో రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించాలని 23 కోర్టును కోరింది. మరోవైపు ఈ పిటిషన్‌పై స్పందించేందుకు కేంద్ర వర్గాలు నిరాకరించాయి. దేశంలో ఆన్‌లైన్ గేమింగ్ రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో.. ఈ చట్టం బ్రేకులు వేసింది. సుమారు 70 మిలియన్లకు పైగా రిజిస్టర్డ్ ప్లేయర్లతో ఉన్న %ూ%23 కంపెనీ చట్టాన్ని సవాల్‌చేస్తూ కోర్టుకు ఎక్కింది. అయితే.. ఈ కేసు ఫలితం భారత ఆన్‌లైన్ గేమింగ్ రంగ భవిష్యత్తును ప్రభావితం చేసే అవకాశం లేకపోలేదు.

**ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్-2025**

**ముఖ్యాంశాలు:**

'ఆన్‌లైన్ గేమింగ్' చట్టం ప్రకారం డబ్బుతో ఆడించే అన్ని అన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లను పూర్తిగా నిషేధించిన ట్టయింది.

డబ్బుతో ఆడే గేమ్స్ నడపడం, ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం కాగ్నిజబుల్, బెయిల్ లేని నేరాలుగా పరిగణించబడతాయి. నేరస్తులకు మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.1 కోటి వరకు జరిమానా విధించే చాన్స్ ఉంది. నేరాలు రిపీట్ అయితే రూ.2 కోటి వరకు జరిమానా, కనీస శిక్ష విధిస్తారు. ప్రకటనలకు ప్రచారం చేసినా రెండేళ్ల జైలు, రూ.50 లక్షల వరకూ జరిమానా ఉంటుంది. బ్యాంకులు, పేమెంట్ గేట్‌వేలు వంటి ఆర్థిక సంస్థలు నిషేధిత గేమ్స్‌కు సంబంధించిన లావాదేవీలను ప్రాసెస్ చేయడం నిషేధం. జాతీయ నియంత్రణ సంస్థ ఏర్పాటు చేసి గేమ్స్‌ను నమోదు చేసి, పర్యవేక్షణ చేయనుంది కేంద్ర ఐటీ శాఖ. అయితే.. డబ్బు ప్రమేయం లేని ఈ-స్పోర్ట్స్‌కు మాత్రమే చట్టబద్ధత ఉంటుంది. మానసికోల్లాసం, నైపుణ్యాభివృద్ధి కోసం సోషల్, ఎడ్యుకేషన్ గేమ్స్‌ను ఆడుకోవచ్చు.

## నేపాల్ బిర్‌గుంజ్‌లో కలరా వ్యాప్తి.. ముగ్గురు మృతి, ఆస్పత్రిలో 300 మంది

**కాఠ్మాండు:** నేపాల్‌లోని పార్సా జిల్లాలో కలరా వ్యాధి వ్యాపిస్తున్నది. వారం నుంచి ఆ కేసులు ఎక్కువయ్యాయి. ఇప్పటి వరకు ముగ్గురు మృతిచెందారు. సుమారు 300 మంది అతిసారంతో అస్పత్రి పాలయ్యారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నది. శుక్రవారం నుంచి బిర్‌కుంజ్ మెట్రోపాలిటన్ సిటీ ఆస్పత్రిలో డయేరియా వ్యాధి లక్షణాలతో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ర్యాపిడ్ టెస్టుల ద్వారా కలరా వ్యాపిస్తున్నట్లు గుర్తించారు. యాంటీజెన్ పరీక్షలో విబ్రియో కలరా 01 పాజిటివ్‌గా వస్తున్నారు. కాఠ్మాండులోని సెంట్రల్ ల్యాబ్ కూడా ఈ వ్యాధిని ధ్రువీకరించింది. కలరాకు చెందిన సీరో టైప్ బ్యాక్టీరియా వల్ల బంగ్లాదేశ్‌లోనూ తీవ్ర స్థాయి పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నట్లు బిర్‌గుంజ్ ఆస్పత్రి డాక్టర్లు అంచనా వేశారు. బిర్‌గుంజ్‌లోని కొన్ని వార్డుల్లో కేసులు అధికంగా ఉన్నాయి. కొందరు కిడ్నీ సంబంధిత వ్యాధికి

## 50 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్..

**సిమ్లా:** భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడడం వల్ల హిమాచల్ ప్రదేశ్‌లో పరిస్థితి దారుణంగా ఉన్నది. ఇక చండీఘడ్ .. కులు రహదారి పూర్తిగా వాహనాలతో స్తంభించిపోయింది. సుమారు 50 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామైంది. వేల సంఖ్యలో వాహనాలు రోడ్డుపై ఉండిపోయాయి. కీలకమైన నిత్యావసరాలు తీసుకెళ్తున్న ట్రక్కులు చాలా రోజుల నుంచి కదలడం లేదు. దీంతో ఢిల్లీ, ఎన్సీఆర ప్రాంతానికి సరఫరా దెబ్బతిన్నది. చండీఘడ్-మనాలీ హైవేపై పలు ప్రాంతాల్లో రోడ్డు బ్లాక్ అయ్యింది. మండీ, కులు పాయింట్ల వద్ద వాహనాలు ఆగిపోయాయి. చిన్న వాహనాలకు క్లియరెన్స్ దక్కినా.. భారీ ట్రక్కులకు మాత్రం ఇంకా క్లియరెన్స్ లభించడం లేదు. దీంతో పండ్లు, కూరగాయలు, ఇతర కీలక వస్తువుల తరలింపు కష్టసాధ్యమవుతోంది. తీవ్ర వర్షాల వల్ల నష్టం కూడా తీవ్రంగా ఉన్నట్లు ట్రక్కు డ్రైవర్లు చెబుతున్నారు. యాపిల్ పండ్లు, టమోటాలు, కూరగాయలతో కూడిన ట్రక్కులు నిలిచిపోవడంతో అవన్నీ కుళ్లిపోతున్నాయి. ప్రతి ట్రక్కులో సుమారు 5 లక్షల మేర సరుకు ఉన్నట్లు భావిస్తున్నారు. అయితే కనీసం 50 కోట్లు ఖరీదు చేసే యాపిల్ పండ్లు ఆ వాహనాల్లోనే మురిగిపోతున్నట్లు డ్రైవర్లు చెబుతున్నారు. కూరగాయల మండీల వద్ద ట్రక్కులు జామ్ కావడంతో యాపిల్స్ అన్నీ కళ్లిపోతున్నట్లు ఓ డ్రైవర్ తెలిపాడు. మరో వైపు బియానస్ నది ఉగ్రంగా ప్రవహిస్తున్న కారణంగా అనేక ప్రాంతాల్లో రోడ్లు తెగుతున్నాయి. రామ్‌శిల వద్ద ఇండ్లు డ్యామేజ్ అయ్యాయని, చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని స్థానికులు కోరారు.

## వినాయక చవితి రోజు.. మంత్రిని పరిగెత్తించి కొట్టిన గ్రామస్థులు

**పాట్నా:** వారం రోజుల క్రితం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. సాధారణంగా ఇటువంటి విషాద ఘటనల తర్వాత జిల్లా స్థాయి నేతలు, ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చే ప్రయత్నం చేస్తారు. కానీ తాజాగా జరిగిన ఘటన అందుకు భిన్నంగా ఉంది. ప్రమాదం జరిగిన ఐదు రోజుల తర్వాత నిన్న వినాయక చవితి రోజు బాధితులను


PRE-OFFER ADVERTISEMENT IN ACCORDANCE WITH REGULATION 18(7) OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AS AMENDED, ("SEBI (SAST) REGULATIONS") FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF

# VILIN BIO MED LIMITED

(CIN: L24230TG2005PLC046689)
Having registered office at Plot No. 43, H. No. 8020269/S/43, 2nd Floor, Sagar Co-op Housing Society Ltd., Road No.2, Banjara Hills, Khairtabad, Hyderabad, Telangana, India, 500034.
e-mail ID: cs@vilinbiomed.co.in; Tel: 040- 79618843, Website: www.vilinbiomed.co.in

**OPEN OFFER FOR ACQUISITION OF UP TO 36,27,000 (THIRTY SIX LAKHS TWENTY SEVEN THOUSAND ONLY) FULLY PAID-UP EQUITY SHARES OF FACE VALUE OF ₹10/- EACH ("EQUITY SHARES") REPRESENTING THE 26% OF THE VOTING SHARE CAPITAL OF VILIN BIO MED LIMITED ("TARGET COMPANY") FROM THE PUBLIC SHAREHOLDERS OF TARGET COMPANY, AT A PRICE OF ₹23.40/- (RUPEES TWENTY THREE RUPEES AND PAISA FORTY ONLY) ('OFFER PRICE') PER FULLY PAID UP EQUITY SHARE OF RS. 10 EACH, PAYABLE IN CASH, BY ALLU RAMA KRISHNA REDDY ("ACQUIRER-1"), VENNA PRAVALLIKA ("ACQUIRER-2"), JULAKANTI NAGA AVINASH REDDY ("ACQUIRER-3"), MADDULA JWALA VEERAVENKATA PANDURANGA PRANEETH ("ACQUIRER-4"), ADI MOHAN RAO ("ACQUIRER-5"), SHANKAR REDDY KATIREDDY ("ACQUIRER-6"), KUNDOOR KARUNAKAR REDDY ("ACQUIRER-7") AND SHAIK SHARAZ ("ACQUIRER-8") (HEREINAFTER COLLECTIVELY REFERRED TO AS 'ACQUIRERS') ALONG WITH RAMIZA SHAIK ('PAC 1'), SHARAF SHAIK ('PAC 2') HEREINAFTER COLLECTIVELY REFERRED TO AS 'PACS') PURSUANT TO AND IN COMPLIANCE WITH THE REQUIREMENTS OF THE SEBI (SAST) REGULATIONS (THE "OPEN OFFER" OR "OFFER").**

This pre-offer advertisement **('Pre-Offer Advertisement')** is being issued by AFCO Capital India Private Limited, the Manager to the Offer **('Manager to the Offer' or 'Manager')**, for and on behalf of the Acquirers to the Public Shareholders of the Target Company in compliance with Regulation 18(7) and other applicable provisions of the SEBI (SAST) Regulations. This Pre-Offer Advertisement should be read in continuation of and in conjunction with (a) PA dated March 27, 2025; (b) the DPS dated April 04, 2025 that was published in (i) Financial Express (English) all over India; (ii) Jansatta (Hindi) all over India; (iii) Pratahkal (Marathi) in Maharashtra; and (iv) Pragyajyothi (Telugu) in Telangana State; (c) the Corrigendum to Public Announcement dated April 04, 2025; (d) DLOF dated April 15, 2025 (e) Corrigendum to the PA, DPS and DLOF published in the Newspapers on August 26, 2025 **('Corrigendum')** and (f) the Letter of Offer ("LOF") dated August 18, 2025. (The PA, DPS, DLOF and LOF are herein collectively referred to as **'Offer Document'**).

This Pre-Offer Advertisement is being published in all Newspapers in which the DPS was published.

For the purpose of this Pre-Offer Advertisement:

(a) **Identified Date'** means August 14, 2025, being the date falling on the 10th (tenth) Working Day prior to the commencement of the Tendering Period; and

(b) **Tendering Period'** means the 10 (Ten) Working Days period from Monday, September 01, 2025, to Monday, September 15, 2025 (both days inclusive) within which the Public Shareholders may tender their Equity Shares in acceptance of the Offer.

Capitalized terms used but not defined in this Pre-Offer Advertisement shall have the meanings assigned to such terms in the LOF.

The Public Shareholders of the Target Company are requested to note the following information related to the Offer:

1. **Offer Price:** The Offer Price is ₹ 23.40 (Rupees Twenty Three and paisa Forty only) per fully paid-up Equity Share. The Offer price will be paid in cash in accordance with Regulation 9(1)(a) of the SEBI (SAST) Regulations, 2011 and subject to terms and conditions mentioned in PA, the DPS, DLOF and LOF. There has been no revision in the Offer Price.
2. **Recommendations of the Committee of Independent Directors ('IDC'):** The recommendation of IDC was approved on Wednesday, August 27, 2025 and published on Thursday, August 28, 2025, in the same Newspapers where DPS was published. The IDC is of the opinion that the Offer Price to the Public Shareholders of the Target Company is fair and reasonable in terms of the SEBI (SAST) Regulations. However, the Public Shareholders of the Target Company should evaluate the Open Offer and market performance of the Target Company's Equity Shares and make their own informed decisions with respect to the Open Offer.
3. **Other details of the Offer:**

3.1 The Open Offer is being made under Regulation 3(1) and 4 of the SEBI (SAST) Regulations to the Public Shareholders of the Target Company.

3.2 This Offer is not a competing offer in terms of Regulation 20 of the SEBI (SAST) Regulations. The Offer is not conditional upon any minimum level of acceptance in terms of Regulation 19(1) of SEBI (SAST) Regulations.

3.3 The Letter of Offer dated August 18, 2025 ('LOF') has been dispatched on August 22, 2025, to all the Public Shareholders of the Target Company whose names appeared in the register of members on August 14, 2025, the Identified Date. It is clarified that all Public Shareholders (even if they acquire Equity Shares or if they become shareholders of the Target Company after the Identified Date) or those who have not received the LOF are eligible to participate in the Offer (except the Acquirers, Seller and Promoters and Promoters Group of the Target Company).

3.4 Public Shareholder may participate in the Offer by approaching their Selling Broker and tender the Equity Shares in the Offer as per the procedure mentioned in the LOF.

3.5 Public Shareholders of the Target Company may download the LOF from the website of SEBI (www.sebi.gov.in), NSE (www.nseindia.com), Manager to the Offer (www.afcogroup.in) or obtain a copy of the same from Bigshare Services Private Limited **('Registrar to the Offer')** on providing suitable documentary evidence of holding of the Equity Shares of the Target Company.

3.6 In case of non-receipt/non-availability of the LOF/Form of Acceptance-cum-Acknowledgement, Public Shareholder may participate in the Offer by providing their application in plain paper in writing signed by all shareholder(s), stating name, address, number of shares held, client ID number, DP name, DP ID number, number of Equity Shares being tendered and other relevant documents as mentioned in the LOF. Such Public Shareholders have to ensure that their Equity Shares are transferred in an off-market mode to the Escrow Demat Account before the closure of the Offer.

4. **The procedure for tendering the Equity Shares in the Offer is as below:**

**4.1 In case the Equity Shares are in dematerialised form:** An eligible person may participate in the Offer by approaching their Selling Broker and tender Equity Shares in the Open Offer as per the procedure mentioned in paragraph 8.3 on page no. 43 of the LOF.

**4.2 In case the Equity Shares are in physical form:** Public Shareholders holding Equity Shares in physical form may participate in the Offer by approaching their respective Selling Broker along with a complete set of relevant documents in the manner as set out in paragraph 8.3 on page no. 43 of the LOF.

5. In terms of Regulation 16(1) of SEBI (SAST) Regulations, 2011, the DLOF had been submitted to SEBI on April 15, 2025. The final observations letter bearing reference no. SEBI/HO/CFD/CFD-RAC-DCR-2/P/OW/2025/0000021734/1 from SEBI was received on August 12, 2025 in terms of Regulation 16(4) of the SEBI (SAST) Regulations, 2011 and the observations have been duly incorporated in the LOF and disclosed in the Corrigendum.
6. **Material changes:** Public Shareholders are requested to refer to the Corrigendum for material changes from the date of the PA.
7. **Details regarding the status of the Statutory and other approvals:** As on the date of the LOF, there are no statutory or other approvals required by the Acquirers to complete this offer. However, in case any such statutory approvals are required by the Acquirers at a later date before the expiry of the Tendering Period, this Offer shall be subject to such approvals, and the Acquirers shall make the necessary applications for such statutory approvals.
8. **The tentative schedule of major activities relating to the offer is set forth below**

| Tentative Activity Schedule | Day and Date* | REVISED Day and Date (1) |
|---|---|---|
| Issue Date of the Public Announcement | Thursday, March 27, 2025 | Thursday, March 27, 2025 |
| Publication date of the Detailed Public Statement in the Newspapers | Friday, April 04, 2025 | Friday, April 04, 2025 |
| Last date for filing the Draft Letter of Offer with SEBI | Tuesday, April 15, 2025 | Tuesday, April 15, 2025 |
| Last date for Competing Offer(s) (2) | Wednesday, April 30, 2025 | Wednesday, April 30, 2025 |
| Last date for receipt of comments from SEBI on the Draft Letter of Offer | Thursday, May 08, 2025 | Tuesday, August 12, 2025 (3) |
| Identified Date (4) | Tuesday, May 13, 2025 | Thursday, August 14, 2025 |
| Last date for dispatch of the Letter of Offer to the Public Shareholders of the Target Company whose names appear on the register of members on the Identified Date | Tuesday, May 20, 2025 | Friday, August 22, 2025 |
| Last date for publication of the recommendations of the committee of the Independent Directors of the Target Company to the Public Shareholders for this Offer in the Newspapers | Friday, May 23, 2025 | Thursday, August 28, 2025 |
| Last date for upward revision of the Offer Price and/or the Offer Size | Monday, May 26, 2025 | Thursday, August 28, 2025 |
| Last date of publication of opening of Offer public announcement in the Newspapers | Monday, May 26, 2025 | Thursday, August 28, 2025 |
| Date of commencement of Tendering Period | Tuesday, May 27, 2025 | Monday, September 01, 2025 |
| Date of closing of Tendering Period | Tuesday, June 10, 2025 | Monday, September 15, 2025 |
| Last date for publication of post-offer public announcement in the newspapers in which this DPS has been published | Tuesday, June 17, 2025 | Monday, September 22, 2025 |
| Last date of communicating the rejection/ acceptance and completion of payment of consideration or refund of Equity Shares to the Public Shareholders | Tuesday, June 24, 2025 | Monday, September 29, 2025 |
| Last date for filing the post Offer report with SEBI | Tuesday, July 01, 2025 | Tuesday, October 07, 2025 |

***Notes:***

*(1) To clarify, the actions set out above may be completed prior to their corresponding dates subject to compliance with the SEBI (SAST) Regulations.*

*(2) There had been no competing offer to the Acquirer's offer.*

*(3) Actual date of receipt of SEBI's final observations.*

*(4) The Identified Date is only for the purpose of determining the names of the Shareholders as on such date to whom the LOF shall be sent. It is clarified that all Public Shareholders holding Equity Shares are eligible to participate in the Open Offer at any time before the Offer Closing Date, subject to the terms and conditions mentioned in the DPS and this LOF.*

9. The Acquirers, PACs and their directors accept full responsibility for the information contained in this Pre-offer Advertisement (other than such information as has been obtained from the public sources or provided by or relating to and confirmed by the Target Company) and undertake that they are aware of and will comply with their obligations under the SEBI (SAST) Regulations in respect of this Offer.

| ISSUED ON BEHALF OF THE ACQUIRERS BY THE MANAGER TO THE OFFER | REGISTRAR TO THE OPEN OFFER |
|---|---|
| **AFCO CAPITAL INDIA PRIVATE LIMITED**<br>604-605, Cosmos Plaza, J.P Road,<br>Near D.N Nagar Metro<br>Station, Andheri (West), Mumbai-400053<br>**Tel:** 022-26378100; Fax: +91 22 2282 6580<br>**Contact Person:** Mr. Atul B Oza / Ms. Nikita Bansal<br>**E-mail:** capital@afcogroup.in;<br>**website:** www.afcogroup.in<br>**SEBI Registration Number:** INM000012555 | **BIGSHARE SERVICES PRIVATE LIMITED**<br>Office No S6-2, 6th Floor, Pinnacle Business Park, Next to Ahura Centre, Mahakali Caves Road, Andheri (East) Mumbai – 400093<br>**Tel:** 022 - 62638200 **Fax:** 022- 62638299<br>**Email:** openoffer@bigshareonline.com<br>**Investor Grievance Email:** investor@bigshareonline.com<br>**Website:** www.bigshareonline.com<br>**Contact Person:** Maruti Eate<br>**SEBI Registration No.:** INR000001385 |

10. The Pre-Offer Advertisement would also be available on the SEBI website at www.sebi.gov.in and on the website of the Manager to the Offer at www.afcogroup.in.

**Date: August 27, 2025**
**Place: Hyderabad**



# VILIN BIO MED LIMITED

(CIN: L24230TG2005PLC046689)
Having registered office at Plot No. 43, H. No. 8020269/S/43, 2nd Floor, Sagar Co-op Housing Society Ltd., Road No.2, Banjara Hills, Khairtabad, Hyderabad, Telangana, India, 500034.
e-mail ID: cs@vilinbiomed.co.in; Tel: 040- 79618843, Website: www.vilinbiomed.co.in

Recommendations of the Committee of Independent Directors **("IDC")** on the Open Offer to the Public Shareholders of VILIN BIO MED LIMITED **("Target Company")** under Regulation 26(7) of Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 and subsequent amendments thereto **("SEBI (SAST) Regulations, 2011")**

| | | |
|---|---|---|
| 1. | Date | 27.08.2025 |
| 2. | Name of the Target Company ("TC") | VILIN BIO MED LIMITED |
| 3. | Details of the Offer pertaining to Target Company | The Offer is made by the Acquirers and the PAC in terms of Regulations 3(1) and 4 of SEBI (SAST) Regulations, 2011 36,27,000 (Thirty Six Lakhs Twenty Seven Thousand only) fully paid-up equity shares of face value of ₹10/- each ("Equity Shares") representing the 26% of the Voting Share Capital at a price of ₹23.40 per Equity Share from the eligible Public Shareholders of the Target Company in terms of SEBI (SAST) Regulations, 2011. The Public Announcement ("PA") dated March 27 2025 read with corrigendum given of April 04th 2025; (b) The Detailed Public Statement ("DPS") dated April 04, 2025;<br>(c) The Draft Letter of Offer ("DLOF") dated April 15, 2025 and (d) The Letter of Offer ("LOF") dated August 18, 2025 have been issued by AFCO Capital India Private Limited , the Manager to the Open Offer on behalf of the Acquirers and the PAC. |
| 4. | Name of the Acquirers and PAC with the Acquirers | Acquirers:<br>1. Allu RamaKrishna Reddy<br>2. Venna Prasanna Lakshmi<br>3. Julakanti Naga Avinash Reddy<br>4. Maddula Jwala Veeravenkata Panduranga Praneeth<br>5. Adi Mohan Rao<br>6. Shankar Reddy Katireddy<br>7. Kundoor Karunakar Reddy<br>8. Sharaz Shaik PAC:<br>9. Ramiza Shaik<br>10. Shaik Sharaf |
| 5. | Name of the Managers to the Offer | AFCO CAPITAL INDIA PRIVATE LIMITED<br>(SEBI REGISTRATION NUMBER:INM000012555) |
| 6. | Members of the Committee of Independent Directors | 1. GIRISH MUKTEVI- Chairman<br>2. SASIKANTH PARITALA- Member<br>3. VEERAIAH CHOWDARY KOLLA - Member |
| 7. | IDC Member's relationship with the TC (Director, equity shares owned, any other contract/relationship), if any | IDC members are Independent Directors on the Board of the Target Company. None of them have any equity holding in the Target Company. None of them have entered into any other contract or have other relationship with the Target Company. |
| 8. | Trading in the equity shares/other securities of the TC by IDC Members | No trading in the Equity Shares/other securities of the Target Company has been done by any of the IDC Members during the period of 12 months prior to the PA dated MARCH 27, 2025 and till the date of this recommendation. |
| 9. | IDC Member's relationship with the Acquirers (Director, equity shares owned, any other contract / relationship), if any | Acquirers are individuals. IDC Member's do not have any relationship with the Acquirers in their personal capacities. |
| 10. | Trading in the Equity Shares/other securities of the Acquirers by IDC Members | Not Applicable as Acquirers are individuals |
| 11. | Recommendation on the Open offer, as to whether the offer is fair and reasonable | IDC is of the opinion that Offer Price of □23.40/- offered by the Acquirers and the PAC is in accordance with the regulations prescribed under SEBI (SAST) Regulations, 2011 and is fair and reasonable. |
| 12. | Summary of reasons recommendation | IDC has perused the PA, the DPS and LOF issued on behalf of the Acquirers and the PAC:<br>Based on the review of PA, DPS and LOF, the IDC is of the opinion that the Offer Price of Rs.23.40/- per Equity Share for Public Shareholders offered by the Acquirers and the PAC (which is more than the highest price amongst the selective criteria mentioned under Justification of Offer Price) is in line with the regulation prescribed by SEBI under the SEBI (SAST) Regulations, 2011 and prima facie appears to be justified.<br>However, IDC would like to draw attention of the shareholders that post the public announcement dated March 27,2025, the share price of the Company has increased, and the current share price is higher to the Offer Price.<br>However, the Public Shareholders should independently evaluate the Offer and take informed decision in the matter.<br>Recommendation of IDC as submitted to stock exchanges may be accessed at the website of the Target Company. |
| 13. | Disclosure of voting pattern of the IDC | The recommendations were unanimously approved by the members of the IDC present at the meeting held on August 27, 2025. |
| 14. | Details of Independent Advisors, if any | None |
| 15. | Any other matter(s) to be highlighted | None |

To the best of our knowledge and belief, after making proper enquiry, the information contained in or accompanying this statement is, in all material respect, true and correct and not misleading, whether by omission of any information or otherwise, and includes all the information required to be disclosed by the Target Company under the SEBI (SAST) Regulations, 2011.

**FOR AND ON BEHALF OF COMMITTEE OF INDEPENDENT DIRECTORS OF**
**M/S. VILIN BIO MED LIMITED**
**Sd/- GIRISH MUKTEVI**
**CHAIRMAN COMMITTEE OF INDEPENDENT DIRECTOR**
**DIN: 10709464**
**Place: Hyderabad**
**Date: August 27, 2025**

# ఫ్రీ బస్సు పేరిట ఘరానా మోసం

-మొదటిపేజీ తరువాయి

బస్సులు ఉంటే అందులో కేవలం 6,700 బస్సుల్లో మాత్రమే ఉచిత ప్రయాణాన్ని పరిమితం చేశారు. ఈ బస్సుల్లో కూడా ఆంక్షలు పెట్టారు. 1,560 ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉంటే, అందులో 950 నాన్ స్టాప్ బస్సులకు ఈ పథకం వర్తించదంటూ ఏకంగా బోర్డులు పెడుతున్నారు. ఇది అక్కచెల్లెమ్మలకు చేసిన మోసం కాదా? దగా కాదా? చంద్రబాబు ఇంతమోసం చేసికూడా మీరు చేస్తున్న ప్రచారాలు చాలా విడ్డూరంగా ఉన్నాయి. బస్సు ఎక్కితే చాలు మహిళలంతా లక్షాధికారులు అయిపోయినట్టుగా మీరు అంటున్న మాటలు విని మహిళలంతా నివ్వెరపోతున్నారు. 2014–19 మధ్య డ్వాక్రా రుణాల మాఫీ పేరిట మాయచేసి, చివరికి వడ్డీసైతం ఎగరగొట్టి, తర్వాత మీరు వెన్నుపోటు పొడిచిన ఆ రోజులను కూడా మహిళలంతా మరోసారి చర్చించుకుంటున్నారు. మా ఐదేళ్లకాలంలో మేం చేసిన మంచినీ గుర్తు చేసుకుంటున్నారు. మా ప్రభుత్వ హయాంలో దేశంలో తొలిసారిగా మేం ప్రవేశపెట్టిన అమ్మఒడి పథకాన్ని తొలిఏడాది ఎగ్గొట్టారు. ఒక్కో ఏడాది ఒక్కో పిల్లాడికి రెండేళ్లకు గాను రూ.30 వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.13 వేలే ఇచ్చారు. చాలా మంది పిల్లలకు అది కూడా అందలేదు. మొత్తం 87 లక్షల మంది పిల్లలకు ఇవ్వాల్సి ఉంటే, 30 లక్షల మంది పిల్లలకు కోతపెట్టారు. మహిళల స్వయం సాధికారత కోసం, వారి కాళ్లమీద వారు నిలబడేలా మేం హామీ ఇచ్చిన విధంగా ఆసరా కింద రూ.25,571 కోట్లు వారి చేతికే అందించాం. సున్నావడ్డీ కింద మరో రూ.5వేల కోట్లు అదనంగా ఇచ్చాం. చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదు. మహిళల స్వయం ఉపాధికోసం చేయూత కింద ప్రతిఏటా ఆ అక్కచెల్లెమ్మలకు రూ.18,750ల చొప్పున 33,14,901 మందికి రూ.19,189.59 కోట్లు నేరుగా వారి చేతికే ఇచ్చి, అమూల్, పీ అండ్ జీ, హిందుస్థాన్‌లీవర్, మహీంద్రా, ఐటీసీ లాంటి ప్రఖ్యాత సంస్థలను బ్యాంకులతో అనుసంధానం చేస్తూ, వారి కాళ్లమీద వాళ్లు నిలబడేలా ప్రోత్సహిస్తూ, బ్రహ్మాండంగా అమలు చేశాం. ఎప్పుడూలేని విధంగా కాపు నేస్తం కింద 4,62,878 మంది కాపు అక్క చెల్లెమ్మలకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రూ.2,029 కోట్లు, మేనిఫెస్టోలో మేం



పెట్టకపోయినా, అగ్రకులాల్లోని పేదలైన అక్క చెల్లెమ్మలకు ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున ఈబీసీ నేస్తం కింద మరో 4,95,269 మందికి రూ.1,876 కోట్లు ఇచ్చాం. 1.05 కోట్ల మంది మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని అమలు చేసి, డ్వాక్రా రుణాలపై వారు కట్టాల్సిన వడ్డీని మా ప్రభుత్వమే భరిస్తూ రూ.4,969 కోట్లు చెల్లించాం. 31 లక్షలకు పైగా ఇళ్లపట్టాలు అక్కచెల్లెమ్మలకే ఇస్తూ వారి పేరు మీదే రిజిస్ట్రేషన్ చేశాం. ఇందులో ఏకంగా 22 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. మహిళా సాధికారతలో మా పరిపాలనా కాలం ఒక స్వర్ణయుగం, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయం, మా చిత్త శుద్ధికి నిదర్శనం.

చంద్రబాబు మీరు కొనసాగుతున్న ఈ పథకాలన్నింటినీ మీరు నిర్దాక్షిణ్యంగా రద్దు చేసి, మహిళలను మళ్లీ పేదరికంలోకి నెట్టి, లక్షలాది కుటుంబాలను దెబ్బతీశారు. చేయకూడని ద్రోహం చేస్తూ, పైగా ఇచ్చిన అరకొర బస్సుల్లో ప్రయాణిస్తే లక్షాధికారులు అయిపోతారంటూ మోసపుచ్చే మాటలు మాట్లాడుతున్నారు. మీరు చేస్తున్నది మోసం కాదా? దగా కాదా? అంతేకాదు మీరు ఏడాదికి ఇస్తానన్న 3 ఉచిత సిలిండర్ల పథకం కూడా ఈ మాదిరిగానే అఘోరించింది. గత ఏడాది మూడు సిలిండర్లకుగాను మీరు ఇచ్చింది ఒక్కటే. రాష్ట్రంలో 1.59 కోట్ల కనెక్షన్లు ఉంటే, ఏడాదికి మూడు సిలిండర్లకుగాను రూ.4,100 కోట్లు అవసరం. మొదటి ఏడాది ఇచ్చింది ఒక్క సిలిండర్. అదికూడా అందరికీ ఇవ్వలేదు. ఖర్చు చేసింది కూడా కేవలం రూ.764 కోట్లు. మిగిలిన 2 సిలిండర్లు ఎగ్గొట్టారు. ఇప్పుడు రెండో ఏడాది కూడా అంతే. మూడు సిలిండర్లకోసం రూ.4,100 కోట్లకుగాను ఇప్పటికి ఇచ్చింది కేవలం రూ.747 కోట్లే. ఇది మోసం కాదా? దగా కాదా? అందుకే బాబు ష్యూరిటీ%ా% మోసం గ్యారంటీ!

# ఆడారికి కీలక పదవి
# తెలుగు తమ్ముళ్ల ఫైర్

**విశాఖపట్టణం :** అడారి ఆనంద్ కుమార్.. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు. కాషాయ కండువా కప్పుకున్న ఆరు నెలల్లోనే? అది కూడా ఎలాంటి సంఘ్ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా రాష్ట్ర స్థాయి కీలక పదవి లభించడం కమలదళంలో కొత్త ట్రెండ్. ఇప్పుడీ పరిణామం బీజేపీ కంటే టీడీపీ వర్గాల్లోనే ఆసక్తికరమైన చర్చకు తెరతీసింది. కారణం, రాజకీయంగా చెక్ పెట్టేందుకు జరిగిన ప్రయత్నాలను లాబీయింగ్ ద్వారా తిప్పికొట్టడంలో ఆనంద్ సక్సెస్ అవ్వడమేనంటున్నారు. టీడీపీతో ఆడారి ఫ్యామిలీది మూడున్నర దశాబ్దాల అనుబంధం. ఉమ్మడి విశాఖ జిల్లా రాజకీయాలు విజయ విశాఖ కో ఆపరేటివ్ డెయిరీ చుట్టూ తిరుగుతుంటాయి. ఐదు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఎంపిక చేసేది టీడీపీ హైకమాండ్ అయినా తెరవెనుక వ్యూహాలను అమలు చేసి పార్టీకి విజయాలను అందించడంలో విశాఖ డెయిరీ మాజీ చైర్మన్ అడారి తులసీరావుది కింగ్ మేకర్ ఇమేజ్. మాడుగుల, చోడవరం, పెందుర్తి, యలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో రైతులు, పాల డెయిరీ సంఘాలతో ఉన్న నెట్ వర్క్ కారణంగా? అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్దేశించే స్థాయిలో ఆయన లాబీయింగ్ చేసేవారనేది టీడీపీ వర్గాల టాక్. ఈ కారణంతోనే డెయిరీ వ్యవహారాలపై వచ్చిన ఆరోపణల మీద 2004 ? 2009 మధ్య అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ నిర్వహించింది.అయితే, ఆ నివేదికలు., యా జమాన్యంపై తీసుకున్న చర్యలు బహిర్గతం కాకపోగా అసలు చర్చల్లోకి రావడం మానేసి చాలా కాలం అయింది. ఈ పరిస్థితుల్లో.. 2019ముందు తెలుగుదేశం పార్టీలో యాక్టివ్ పాలిటిక్స్ ప్రారంభించారు తులసీరావు కుమారుడు అడారి ఆనంద్ కుమార్. తండ్రి కేవలం తెర వెనక రాజకీయం చేయగా.. ఆనంద్ మాత్రం ఆన్ స్క్రీన్ ఎంటరైపోయారు. 2019 ఎన్నికల్లో అనకాపల్లి లోక్‌సభ సీట్లో టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగారాయన. రాజకీయ కుటుంబం, సామాజిక, ఆర్థికంగా పటిష్టంగా ఉండటంతో ఆనంద్‌పై ఆఖరి నిముషంలో అభ్యర్థిని మార్చి కొత్త స్కెచ్ వేసి సక్సెస్ అయింది వైసీపీ. అనూహ్యంగా గవర సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సత్యవతి అభ్యర్థిగా నిలిపిన ఫ్యాన్ పార్టీ భారీ విజయం నమోదు చేసింది. ఇక వైసీపీ అధికారంలోకి వచ్చాక కుటుంబ పాలనగా వున్న విజయ విశాఖ డెయిరీపై పాలకవర్గం మీద దృష్టి సారించిందనే ప్రచారం జరిగింది.ఆ ప్రచారం నడుమే.. ఎవ్వరూ ఊహించని విధంగా.. వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు ఆనంద్. తండ్రి టీడీపీకి స్టాండ్ అయితే కుమారుడు వైసీపీలో యాక్టివ్ పాలిటిక్స్ మొదలెట్టారు. గ్రేటర్ విశాఖపై పట్టు బిగించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ.. 2024



ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకర్గంపై ఫోకస్ పెట్టింది. ఆ క్రమంలో టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గణబాబుపై పోటీ చేసిన ఆనంద్.. బలమైన అభ్యర్థిగా ప్రొజెక్ట్ అవ్వడంతో ఫలితాలు వచ్చే వరకు ఉత్కంఠ కొనసాగింది. కానీ, కూటమి వేవ్, వైసీపీ అంతర్గత రాజకీయాలు కారణంగా ఆనంద్ ఓడిపోయినట్టు చెప్పుకుంటారు. దీంతో ఆయన యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరం అవుతారని, వ్యాపారాలపైనే దృష్టి సారిస్తారనే ప్రచారం జరిగింది. అందుకు తగ్గట్టుగానే కొన్ని నెలలు కామ్‌గా ఉన్నారు అడారి. అదే సమయంలోలో కూటమి పార్టీలు కీలక ఆరోపణలను తెరపైకి తెచ్చాయివిశాఖ డెయిరీ నిధులు గోల్ మాల్ అయ్యాయని, కుటుంబ పాలన కారణంగా నష్టం జరుగుతోందని, పాడి రైతుల కష్టానికి ఫలితం లేకుండా పోతోందని ఆరోపించింది టీడీపీ. డెయిరీ యాజమాన్యం ప్రభుత్వ భూమిని కలిపేసుకుందంటూ జనసేన మరో విషయాన్ని బయటపెట్టింది. ఈ పరిణామాలన్నిటి మధ్య? విచారణ కోసం శాసనసభ లో పట్టుబట్టింది టీడీపీ. దీంతో విచారణకు హౌస్ కమిటీని నియమించారు స్పీకర్ అయ్యన్న పాత్రుడు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలోని కమిటీ క్షేత్ర స్థాయి పర్యటన జరిపి.. అసలు వచ్చిన ఫిర్యాదుల కంటే ఎక్కువ, ఇంకా తీవ్రమైన అవకతవకలు జరిగినట్టు అభిప్రాయపడింది. లెక్కలు తీసేందుకు సాంకేతిక సహకారం కూడా అవసరమని భావించింది. దీంతో విశాఖ డెయిరీలో అడారి ఫ్యామిలీ హవా ముగిసినట్టేనన్న ప్రచారం మొదలైంది. కీలకమైన డైరెక్టర్లు టీడీపీలోకి జంప్ అయిపోవడంతో డెయిరీ పాలిటిక్స్ ఆసక్తికరంగా కనిపించాయిఈ వ్యూహాలను ఆనంద్ ఎలా ఎదుర్కొంటారన్న చర్చ జరుగుతుండగానే మాస్టర్ స్ట్రోక్ ఇచ్చారాయన. అనూహ్యంగా బీజేపీ తీర్థం పుచ్చేసుకోవడం?..దానికి పార్టీ ముఖ్య నాయకత్వం నుంచి పూర్తిస్థాయి సానుకూలత వ్యక్తం కావడం ఆసక్తికర పరిణామం. కేవలం డెయిరీ మీద పట్టు నిలబెట్టుకోవడం కోసమే ఆనంద్ సేఫ్ గేమ్ ఆడారన్న అభిప్రాయం వ్యక్తం అయింది. అదలా ఉండగానే? ఇప్పుడు అడారికి రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్ష పీఠం లభించింది. ఇది కూటమిలో ప్రధాన భాగస్వామిగా వున్న తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఊహించనిది. ఇప్పుడు కూడా టీడీపీ నాయకులు అడారి అవినీతి గురించి బహిరంగంగా మాట్లాడతారా? మిత్రపక్షం రాష్ట్ర ఉపాధ్యక్షుడి మీద విచారణ కోరతారా అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడు హౌస్ కమిటీ విచారణ ఎంత సమర్థవంతగా ముందుకు వెళుతుందన్నది బిగ్ క్వశ్చన్. అడారి ఎత్తును టీడీపీ చిత్తు చేస్తుందా? లేక మన కూటమిలోకి వచ్చేశాడు కదా అని సర్దుకుపోతుందా అన్నది ఆసక్తికరంగా మారింది.

## అందరూ మిత్రులే...

**విజయవాడ :** ఏ రాష్ట్రంలోనైనా ప్రాంతీయ పార్టీలు ప్రత్యర్థులుగా ఉంటూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వాన్ని ఒకరు మద్దతిస్తే, మరొకరు వ్యతిరేకిస్తారు. కానీ ఏపీ రాజకీయాల తీరు వేరు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి ఇక్కడ ప్రధాన ప్రాంతీయ పార్టీలైన తెలుగుదేశం, వైసీపీలు కేంద్రంలో ఉండే బీజేపీ వైపు నిలుస్తున్నాయి. 2014 ఎన్నికల్లో టీడీపీ నేరుగా బీజేపీతో పొత్తు పెట్టుకుని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ కూడా కేంద్రంలో ఉన్న బీజేపీకి అనేక సందర్భాల్లో మద్దతుగా నిలిచింది. ఇక నాడు ప్రారంభమయిన దోస్తీ నేటి వరకూ కొనసాగుతూనే ఉంది. 2014లో కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన టీడీపీ, బీజేపీలు తర్వాత విభేదాలతో విడిపోయాయి. ఎన్డీఏ నుంచి టీడీపీ బయటకు వచ్చేసింది. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో నాడు బీజేపీని వ్యతిరేకించిన చంద్రబాబు దాదాపు ఐదేళ్లు ఢిల్లీకి వెళ్లలేదు. 2019 ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ పట్ల టీడీపీ సాఫ్ట్ కార్నర్ గా వ్యవరిస్తూ వచ్చింది. అంతేకాదు టీడీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు నలుగురు బీజేపీలోకి వెళ్లిపోయారు. ఇక అప్పటి నుంచి నాడు అధికారంలో ఉన్న వైసీపీ, ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మద్దతిస్తూ వస్తుంది.

## 10,350 మెట్రిక్ టన్నుల యూరియా
## నేడు గంగవరం పోర్టులో దిగుమతి

**అమరావతి :** రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరోక శుభవార్త తెలిపారు. యూరియా సరఫరా విషయంపై కేంద్ర వ్యవసాయ ఎరువుల రసాయనిక మంత్రితో మాట్లాడటంతో నేడు రాష్ట్రానికి 10,350 మెట్రిక్ టన్నుల యూరియా గంగవరం పోర్టునకు చేరుకుంటున్నదని మంత్రి అచ్చెన్న తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనకు సత్వరమే సానుకూలంగా స్పందించి రాబోయే సెప్టెంబర్ నెల 6 వ తేదీనాడు రావలసిన యూరియా సరుకును వారం ముందుగానే రాష్ట్రానికి సరఫరా చేసినందుకు కేంద్రానికి మంత్రి అచ్చెన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో త్వరితగతిన యూరియా రాష్ట్రానికి చేరుకుంటుందని అన్నారు. ఇండియన్ పొటాష్ లిమిటెడ్ ( ఐ పి యల్) కంపెనీ ద్వారా ఈ ఎరువులను గంగవరం పోర్టులో దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని వ్యవసాయ పంటల సాగు పరిస్థితి, వాటి దశలను బట్టి యూరియా అవసరాలను శాస్త్రీయంగా బేరీజు చేసుకుంటూ,ప్రణాళిక బద్ధంగా అత్యంత అవసరం ఉన్న ప్రాంతాలకు, తక్షణ పంట అవసరాలకు అనుగుణంగా మాత్రమే ,వ్యవసాయ అధికారుల పూర్తి పర్యవేక్షణలో రైతులకు యూరియా ను సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ కమీషనర్ డిల్లీ రావుకు మంత్రి ఆదేశించారు. సెప్టెంబర్ నెల మొదటి వారంలో కాకినాడ పోర్ట్ కు సుమారు మరొక 25000 మెట్రిక్ టన్నుల యూరియాకు తక్కువ కాకుండా సరఫరాకు కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి తెలిపారు . రైతులు యూరియా సరఫరా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ ఖరీఫ్ సీజన్ కి యూరియా పుష్కలంగా లభిస్తుందని హామీ ఇచ్చారు . రైతులు వారి పంట తక్షణ అవసరాలకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, వచ్చే రబీ సీజన్ కు ముందుస్తు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని రైతులను మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులను ఇతర రాష్ట్రాలకు , పక్కదారి మళ్ళకుండా,అధిక ధరలకు అమ్మకుండా , నిఘా ఎన్ఫోర్స్మెంట్ ను మరింత కట్టుదిట్టం చేసి ,కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు . ప్రతి జిల్లాలో కలెక్టర్ , ఎస్పీల ఆధ్వర్యంలో వ్యవసాయ , పోలీసు ,విజిలెన్స్ ,రెవెన్యూ ,పరిశ్రమల అధికారులతో సంయుక్త టీమ్ లను ఏర్పరిచి తనిఖీలను చేస్తున్నామని తెలిపారు

## పండుగలాంటి వార్త.. త్వరలో జిల్లా కమిటీల ప్రకటన

-మొదటిపేజీ తరువాయి

విమర్శిస్తోందని చెప్పుకొచ్చారు. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని భరోసా కల్పించారు. అర్హులకు న్యాయం జరిగేలా పార్టీ యంత్రాంగం పని చేయాలని సూచించారు. పెన్షన్ల పంపిణీ సందర్భంగా ఇంటింటికీ వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఎంతో చేస్తున్నామని... చేసింది చెప్పుకుందామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తాయని ఆయన ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఒకట్రెండు చోట్ల మినహా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు ఆయనకు తెలిపారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాలని అధికారులకు గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలోనూ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## ఆలోపతితో పాటు..
## ఇతర వైద్య సేవలు

**అనంతపురం :** ఏపీలో ఆయుష్ వైద్య సేవలను మెరుగుపరచడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్ అన్నారు. ఆయుర్వేద, హోమియో, యూనాని, ప్రకృతి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆసుపత్రులను కొత్తగా ఏర్పాటుచేసేందుకు



అవసరమైన చర్యలను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోనే తొలి నేచర్ క్యూర్ వైద్య కళాశాల వైజాగ్ లో రాబోతుంది. ఇందులో 2026?27 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు ప్రారంభం కాబోతున్నాయి. విశాఖ, కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధమవుతున్నాయి. అలాగే... విశాఖ నగరంలోనే ప్రభుత్వ ఆయుర్వేద మందుల తయారీ, నాణ్యత పరీక్షల ప్రయోగ శాల కూడా రాబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం.. 2016?17లో నేచర్ క్యూర్ ఆసుపత్రి (ప్రకృతి వైద్య కళాశాల), రెండు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చూపుతున్న చొరవతో కాకినాడ ఆసుపత్రికి రూ.7.17 కోట్లు, విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రికి రూ.4.18 కోట్లు, నేచర్ క్యూర్ వైద్య కళాశాలకు రూ.4.08 కోట్లు మంజూరయ్యాయని వైద్య శాఖ ప్రకటన రిలీజ్ చేసింది. కేంద్రం నుంచి మూడు సంవత్సరాల తరువాత నిధుల విడుదల అవుతున్నాయనీ దీనివల్ల ఆయుష్ వైద్య సేవలు మెరుగుపడుతున్నాయని మంత్రి సత్యకుమార్ అన్నారువిశాఖలోని విమ్స్ ప్రాంగణంలో రూ.16.40 కోట్లతో చేపట్టిన నేచర్ క్యూర్ వైద్య కళాశాలలో 2026?27 విద్యా సంవత్సరం నుంచి బ్యాచులర్ ఆఫ్ నాచురోపతి అండ్ యోగా సైన్సెస్ (బీఎన్వైఎస్) కోర్సులో తరగతులు ప్రారంభంకానున్నాయి. బీఎన్ వైఎస్ కోర్సులో 50 సీట్ల భర్తీకి కేంద్రం ఆమోదం తెలుపనుంది. ఈ కళాశాల పక్కనే.. రూ.14.85 కోట్ల వ్యయంతో 50 పడకలతో చేపట్టిన ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి నిర్మాణపనులు కూడా పూర్తయ్యేద శలో ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ప్రజలకు త్వరలోనే అందుబాటులోనికి వస్తాయి. వీటి ఆధారంగా కేంద్రం అడ్మిషన్స్ కు అనుమతి ఇస్తునీది. గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ అయినందున అడ్మిషన్స్ త్వరగా స్టార్ట్ చేయడానికి వెసులుబాటు ఉంది.నేచర్ క్యూర్ వైద్య కళాశాల ఏర్పాటుకు తగ్గట్లు ప్రత్యేకంగా నేచర్ క్యూర్ ఆసుపత్రి ఏర్పాటుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 50 పడకలతో ఈ ఆసుపత్రి ఏర్పాటుపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. సుమారు రూ.16 కోట్లు కేంద్రం నుంచి రానున్నాయి.విశాఖలోని శొంఠ్యాం ప్రాంతంలో సుమారు రూ.6 కోట్లతో ఆయుర్వేద ఫార్మసీ, డ్రగ్ టెస్టింగ్ లేబరోరేటరీల భవన నిర్మాణాలు పూర్తికావొచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుమారు రూ.5 కోట్లతో పరికరాలు, యంత్రాలు, ఇతర వాటి కొనుగోళ్ల ప్రక్రియ జరగనుంది.కాకినాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో 50 పడకలతో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ఇక్కడ ప్రారంభించేందుకు వీలుగా అవసరమైన వైద్య పరికరాలు, యంత్రాల కొనుగోళ్లు జరుగుతున్నాయి. మూడు నెలల్లోగా ఈ ఆసుపత్రి సేవలు ప్రజలకు అందుబాటులోనికి రానున్నాయి.నేషనల్ ఆయుష్ మిషన్ కింద కాకినాడలో ఆయుర్వేద వైద్య కళాశాల, శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో ఆయుర్వేద వైద్య కళాశాలల ఏర్పాటుఆమోదం కోసం కేంద్ర ఆయుష్ శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ వెల్లడించారు. ధర్మవరంలో ఆయుర్వేద కళాశాలకు అనుబంధంగా ఉండాల్సిన ఆయుర్వేద ఆసుపత్రిని 50 పడకలతో ఏర్పాటుచేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. మంత్రి సత్యకుమార్ ధర్మవరం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

సంపాదకీయం

# అణు వ్యతిరేక ఉద్యమం ఆవశ్యకత

ప్రపంచ చరిత్రలో అణుశక్తి మానవ మేధస్సు ఆవిష్కరణకు ప్రతీకగా నిలిచినప్పటికీ, అదే శక్తి మానవ నాగరికతను నాశనం చేసే భయంకర శక్తిగా కూడా పరిణమించింది. ప్రపంచ శాంతి, మానవ రక్షణ, పర్యావరణ పరిరక్షణ అనే అంశాలు నేటి యుగంలో అత్యంత ప్రాధాన్యం సంతరించు కున్నాయి. అణు ఆయుధాలు మానవజాతికి శక్తి, ఆధిపత్యం, సాంకేతిక ప్రగతి యొక్క చిహ్నాలుగా భావించ బడినా వాటి విధ్వంసకర శక్తి ప్రపంచాన్ని పునరావృతంగా ఆలోచించేలా చేస్తోంది. అందుకే ప్రతి సంవత్సరం ఆగస్టు 29న అంతర్జాతీయ అణు పరీక్షల వ్యతిరేక దినోత్సవం జరుపు కుంటారు. 1991లో కజాఖ్‌స్తాన్ లోని సెమిపాలటిన్స్క్ అణు పరీక్షా క్షేత్రం మూతపడిన రోజు గుర్తింపుగా ఐక్యరాజ్య సమితి 2009 డిసెంబర్ 2న తీర్మానం ఆమోదించి ఈ దినోత్సవాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. ఈ నిర్ణయం అణు పరీక్షలు మానవ జాతిపై మోపిన విపరీతమైన దుష్పరిణామాలను స్మరింప జేయడమే కాక భవిష్యత్తులో అణు ముప్పులను నివారించే ప్రయత్నాలకు ఒక బలమైన ఆహ్వానం. ప్రపంచ చరిత్రలో అణు పరీక్షల మొదటి దృశ్యం 1945 జూలై 16న అమెరికా న్యూ మెక్సికోలోని అలమోగోర్డోలో "ట్రినిటీ" పేరిట జరిగిన ప్రయోగమే. తరువాత అదే సంవత్సరం జపాన్‌పై హిరోషిమా, నాగసాకిపై అణు బాంబులు ప్రయోగించ బడినప్పుడు ప్రపంచం అణు శక్తి యొక్క భయానకతను ప్రత్యక్షంగా చూచింది. ఆ ఘోర వినాశనం లక్షలాది ప్రాణాలను బలి తీసుకున్నదే కాక తరతరాల పాటు ఆ ప్రాంతాల్లో వికలాంగత్వం, కేన్సర్లు, పర్యావరణ కాలుష్యం వంటి అపరిమిత కష్టాలను మిగిల్చింది. ఆ తర్వాత అమెరికా, సోవియట్ యూనియన్, ఫ్రాన్స్, బ్రిటన్, చైనా తదితర దేశాలు యుద్ధ కాలంలో ఆధిపత్య పోరులో భాగంగా వందలాది అణు పరీక్షలు జరిపాయి. ఈ పరీక్షలు కేవలం ఎడారులు, సముద్రాలు, భూమి గర్భానికే పరిమితం కాలేదుబీ వాటి ప్రభావం వాతావరణంలో రేడియోధార్మిక కణాలుగా వ్యాప్తి చెంది మానవ ఆరోగ్యం, పర్యావరణ సమతుల్యంపై తీవ్ర ప్రభావం చూపింది. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటివరకు 2,000కి పైగా అణుపరీక్షలు జరిగాయి. వీటిలో అమెరికా 1,030, సోవియట్ యూనియన్ 715, ఫ్రాన్స్ 210, బ్రిటన్ 45, చైనా 45, భారత్ 6, పాకిస్తాన్ 6, ఉత్తర కొరియా 6 పరీక్షలు జరిపాయి. ప్రతి పరీక్ష వాతావరణంలో విష రసాయనాలు, రేడియేషన్ విడుదల చేస్తూ జీవవైవిధ్యాన్ని ముప్పుకు గురిచేసింది. సంవత్సరాలుగా అణు పరీక్షల వ్యతిరేకంగా ప్రజల నిరసనలు ఉధృతమయ్యాయి. జపాన్‌లో అణుబాంబు బాధితులు, శాంతి కార్యకర్తలు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమాలు నడిపారు. ఈ నేపథ్యంలో 1963లో అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్‌లు "పాక్షిక అణు పరీక్షా నిషేధ ఒప్పందం"పై సంతకం చేసి భూమి మీద, వాతావరణంలో, నీటిలో పరీక్షలను నిషేధించాయి. అయితే భూగర్భ పరీక్షలకు మాత్రం అవకాశం ఇచ్చారు. తదనంతరం 1996లో సమగ్ర అణు పరీక్షా నిషేధ ఒప్పందం రూపొందినా అది అమల్లోకి రాలేదు, ఎందుకంటే అణు శక్తివంతమైన కొన్ని దేశాలు దానిని అనుమోదించలేదు. అయినప్పటికీ, ఆ ఒప్పందం అంతర్జాతీయ రాజకీయాల్లో అణు నియంత్రణకు ఒక ప్రధాన పునాది వేసింది. భారతదేశం 1974లో "స్మైలింగ్ బుద్ధా" పేరిట మొదటి అణుపరీక్ష, 1998లో పోఖ్రాన్-×× పేరిట ఐదు అణుపరీక్షలు నిర్వహించింది. అయితే భారత్ ఎల్లప్పుడూ "ప్రథమంగా అణ్వస్త్ర వినియోగం చేయమని" స్పష్టంగా ప్రకటించింది. ఈ విధానం ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇస్తుంది. అణు పరీక్షల ప్రభావం మానవ జీవితంలో అనేక కోణాలలో ప్రతిఫలించింది. భూగర్భ పరీక్షల వల్ల భూకంపాలు, భూగర్భ జలాల కలుషితం, నేల పాడైపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమయ్యాయి. సముద్ర పరీక్షలు సముద్ర జీవ సంపదపై ఘోర ప్రభావం చూపాయి. వాతావరణంలో వ్యాపించిన రేడియోధార్మిక కణాలు ఆహార శ్రేణిలోకి చేరి తరతరాల పాటు జన్యు వ్యాధులను సృష్టించాయి. వైద్యపరమైన పరిశోధనల ప్రకారం అణు పరీక్షల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలలో కేన్సర్, ల్యూకేమియా, థైరాయిడ్ వ్యాధులు అధికంగా కనిపించాయి. కజాఖ్‌స్తాన్ లోని సెమిపాలటిన్స్క్ ప్రాంతం, పసిఫిక్ మహాసముద్రం లోని బికినీ అటోల్ దీవులు, నెవాడా ఎడారి లాంటి ప్రాంతాలు ఈ విషాదానికి సాక్ష్యాలుగా నిలిచాయి. అంతర్జాతీయ అణు పరీక్షల వ్యతిరేక దినోత్సవం నేడు మనిషి అనుభవించిన దుర్ఘటనల జ్ఞాపకమే కాక భవిష్యత్తు పట్ల మానవజాతికి ఒక హెచ్చరిక. ఈ రోజు దేశాలు పరస్పరం నమ్మకం పెంపొందించుకొని, ఆయుధ పోటీకి బదులుగా శాంతి సహకారం వైపు నడవాలని గుర్తు చేస్తుంది. ఐక్యరాజ్య సమితి, అంతర్జాతీయ శాంతి సంస్థలు, శాస్త్రవేత్తలు, పౌర సమాజం అన్ని వర్గాలు ఈ రోజు నాడు అణు పరీక్షల ముప్పును సవివరంగా చర్చించి ప్రత్యామ్నాయ భద్రతా మార్గాలను అన్వేషిస్తాయి. అణు నిరాయుధీకరణ దిశగా వియన్నా, జెనీవా వంటి నగరాల్లో అనేక చర్చలు జరుగుతాయి. ఇది కేవలం ప్రభుత్వాలకే కాక సాధారణ పౌరులకూ శాంతి పట్ల బాధ్యతను గుర్తు చేసే రోజు. అణు శక్తి శాంతి ప్రయోజనాల కోసం ఉపయోగపడే శక్తివంతమైన సాధనం కావచ్చు. విద్యుత్ ఉత్పత్తి, వైద్యరంగం, వ్యవసాయం వంటి రంగాల్లో అది సద్వినియోగం అవుతుంది. కానీ దాన్ని ఆయుధాలుగా వినియోగించడం మానవ జాతికి అస్తిత్వపరమైన ముప్పు. అందుకే అంతర్జాతీయ సమాజం అణు నిరాయుధీకరణ పట్ల కట్టుబాటుగా ఉండి అణు పరీక్షలు జరపకుండా నిబద్ధతతో ముందుకు సాగాలి. ఆగస్టు 29 మనకు చేసే బోధ ఇదే. భవిష్యత్తు తరాలకు ఒక సురక్షితమైన, శాంతియుతమైన ప్రపంచాన్ని అందించాలంటే అణు ఆయుధాల రహిత భూగోళాన్ని సాధించడానికి ప్రయత్నాలు ఆగ కూడదు. మానవ జీవన విలువను కాపాడటం, ప్రకృతి సమతుల్యతను పరిరక్షించడం, శాంతిని నిలబెట్టడం అనే మూడు లక్ష్యాల కోసం ఈ రోజు మానవ జాతి ఒకటిగా నిలబడి ఆత్మ పరిశీలన చేయాలి. ఈ విధంగా అంతర్జాతీయ అణు పరీక్షల వ్యతిరేక దినోత్సవం చరిత్రను మాత్రమే కాదు, వర్తమానం, భవిష్యత్తును కూడా ఆలోచింపజేసే సందర్భం. ఇది కేవలం ఒక జ్ఞాపక దినం కాదు, మానవజాతి తన దారిని శాంతి, సహజీవనం వైపు మళ్లించుకోవాల్సిన సమయం అని గుర్తు చేసే అంతర్జాతీయ పిలుపు.

# తెలుగు సాహితీ పితామహుడు



ఏదో ఒక రంగాన్ని ఎన్నుకుని అందులోనే జీవితాన్ని గడిపేవారు సామాన్యులు. కోరుకుని ఎన్నుకున్న రంగంలో నిరంతర కృషి సల్పుతూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకునే వారు అసామాన్యులు. కాలూనిన అన్ని రంగాల్లో విశేష కృషి చేస్తూ, ఆయా రంగాల్లో పరిపూర్ణతను సాధించి, నిష్ణాతులై, ఒక ప్రత్యేక స్థానాన్ని పొందేవారే మహనీయులు. తెలుగు సాహిత్య లోకంలో చివరి కోవకు చెందిన మహనీయులు, మహామహులు వేటూరి ప్రభాకరశాస్త్రి. తెలుగు సాహిత్యానికి సక్రమమైన రూపం కల్పించి, ప్రజలందరికీ అందించే ప్రయత్నంలో తమ జీవితాలను ధారపోసిన మహనీయుల్లో అగ్రగణ్యులు వేటూరి. చరిత్రలో లభ్యమవుతున్న, మొట్ట మొదటిదిగా భావించ బడిన తెలుగు పదము "నాగబు" అని కనుగొన్నది ఆయనే కావడం విశేషం. "భాష అడవి వంటిది- కవిత ఉద్యానవనం వంటిది. ఉద్యానవన పెంపు సొంపులకు అరణ్య పరిశోధన అవసరమైనట్టే సుకవితకి భాషా పరిశోధన అవసరం" అని గట్టిగా నమ్మారు. చిన్నతనంలోనే సంపాదించుకున్న "శతావధాని వేటూరి ప్రభాకరశాస్త్రి" అనే గొప్ప పేరును తృణ ప్రాయంగా త్యజించి, తన జీవితానికి అర్థం పరమార్థం అవధానం కాదని, నిరంతర పరిశోధన అని నిర్ణయించుకుని, పరిశోధనకే అంకితమైన ధన్య జీవి వేటూరి. వేటూరి ప్రభాకరశాస్త్రి (ఫిబ్రవరి 7, 1888 – ఆగష్టు 29, 1950) తెలుగు కవి, భాష పరిశోధకులు, చరిత్రకారులు, రచయిత, విమర్శకులు, రేడియో నాటక రచయిత, తెలుగు, సంస్కృత పండితులు. వేటూరి కేవలం మేధావి మాత్రమే కాదు. తెలుగు భాషా, చారిత్రక సాహిత్య నిర్మాణానికి అక్షరాలను పేర్చిన మేస్త్రీ. ఆయన రచయిత మాత్రమే కాదు. విమర్శనా వ్యాస రచనకు ఆద్యులు. పన్నెండో ఏటే పరభాషలో కవిత చేసిన అనన్య సామాన్యులు. పిన్నవయసు శతావధాని. తెలుగు లిపి ప్రాచీనతకు ఆధారంగా దొరుకుతున్న మొట్టమొదటి తెలుగు పదం "నాగబు" గురించి వెలుగు లోనికి తెచ్చిందే వేటూరే కావడం విశేషం. తరువాత కాలంలో అది 'నాగబుద్ధి' అనే పేరులో చివరి అక్షరం మరుగై పోగా 'నాగబు' మాత్రమే శాస్త్రికి దొరికిందని పండితులు తేల్చారు. పదం ఏదయినా మన లిపి ప్రాచీనతను వెదకటానికి అది చాలా తోడ్పడిందనేది కాదన లేని వాస్తవం. ప్రభాకర శాస్త్రి 'నాగబు' తెలుగువారి చరిత్ర గురించిన కొత్తఆలోచనలకు దోహదపడింది అనేది సత్యం. తొలిసారిగా అన్నమయ్య ఉనికిని లోకానికి చాటి చెప్పింది కూడా ఆయనే. అయిదు శతాబ్దాలకు పైగా మరుగున పడిన పదకవితా పితామహుని గురించి తెలియని పరిస్థితుల్లో అన్నమయ్య జీవితం గురించి, ఆయన రచనల గురించీ ఎన్నో విశేషాలను శాస్త్రి వెలుగులోకి తెచ్చారు. తాళ్ళపాక చిన్నన్న వ్రాసిన "అన్నమాచార్య చరిత్ర"ను పరిష్కరించి ప్రచురించారు. అన్నమాచార్య ఉత్సవాలకు శ్రీకారం చుట్టి, ఆయన పదాలకు ప్రాచుర్యం కల్పించారు. సి.పి. బ్రౌను గురించి, తొలి తెలుగు కవయిత్రి తిమ్మక్కను గురించీ ఈ తరానికి తెలియ జేసింది ఆయనే. కాలగర్భంలో కలిసి పోతున్న తెలుగు సంస్కృతీ చరిత్ర పునరుద్ధరకోసం కంకణ ధారియై, దీక్షాదక్షులై సిద్ధి పొందిన తాపసి ఆయన. ప్రభాకరశాస్త్రి, కృష్ణా జిల్లా, మోపిదేవి మండలములో కృష్ణా నది తీరమున ఉన్న పెదకళ్ళే పల్లిలో శ్రీవత్స గోత్రజులైన వేటూరి సుందరశాస్త్రి, శేషమ్మలకు 1888, ఫిబ్రవరి 7 న జన్మించారు. ప్రభాకర శాస్త్రి ప్రాథమిక విద్య స్వగ్రామము లోనే నడిచింది. తండ్రి వద్ద, మద్దూరి రామావధాని వద్ద సంస్కృతాంధ్రములను నేర్చుకొన్నారు. ఉపనయనమైన తర్వాత ప్రభాకరశాస్త్రిని ఆయన తండ్రి శాస్త్రాలు అభ్యసించడానికి చల్లపల్లిలోని అద్దేపల్లి సోమనాథశాస్త్రి వద్ద చేర్పించారు. 16 యేళ్ల వయసులో, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి బందరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని తెలిసి కొందరు సహాధ్యాయులతో కలిసి అక్కడ చేరారు. తెలుగులో తనకు తెలిసినదంతా చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రితో ముఖతః వినోద గోష్ఠిలో విని నేర్చుకున్నదేనని ప్రభాకర శాస్త్రి చెప్పుకున్నారు. తన 19వ యేట మద్రాసు చేరి వెస్లీ మిషన్ హైస్కూలులో తెలుగు పండితునిగా రెండేళ్ళు పనిచేశారు. ఆ సమయములో మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తకశాలకు వెళ్ళి అక్కడి గ్రంథాలను చదువుతుండే వారు. ప్రభాకరశాస్త్రి, తెలుగులో అనేక కావ్యాలు రచించడముతో పాటు అనువాదాలు, వివరణా గ్రంథాలు రచించారు. ఆయన ప్రాచ్యలిఖిత పుస్తకాలయములో అనేక తెలుగు గ్రంథాలను చారిత్రకాధారములతో సవివరముగా పరిష్కరించి ప్రకటించారు. శృంగార శ్రీనాథం, క్రీడాభిరామం, బసవ పురాణం, రంగనాథ రామాయణం, తంజావూరి ఆంధ్ర రాజుల చరిత్ర, ప్రాచీనాంధ్ర శాసనములు, శాతవాహనులు, ఇక్ష్వాకులు, రెడ్డిరాజులు, చాటుపద్య మణిమంజరి, అన్నమాచార్య కీర్తనలు, తొలి తెలుగు రచయిత్రి తిమ్మక్క, తొలి తెలుగు శాసనము... తదితరాలను ఈరోజు అందుబాటులో ఉంచడానికి వేటూరి కృషియే కారణం. తమిళ, కన్నడ భాషలతో బాగా పరిచయము ఏర్పరచుకొని, ఆండాళ్ రాసిన కొన్ని తమిళ పాశురాలను తెలుగులోకి అనువదించారు. మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారంలో విస్తృత పరిశోధనలు చేశారు. అప్పటి వరకూ వెలుగులోకి రాని ఎన్నో తాళపత్రాలు, శాసనాలు, పుస్తకాలను పరిష్కరించారు. తాను ప్రచురించిన ప్రతి గ్రంథానికీ విపుల పీఠికా నిర్మాణం గావించారు. ముప్పయి సంవత్సరాలు మద్రాసులోనే ఉండి సాహితీ సరస్వతికి ఎనలేని సేవ చేశారు. శాస్త్రి సంస్కృత రూపకాలను తెలుగులోకి అనువాదం చేశారు. తెలుగు సాహితీ లోకంలో లబ్ధప్రతిష్ఠులు, పండితులు, పరిశోధకులు, ప్రాచీన వ్మాయ ప్రియులు అయిన వేటూరి ప్రభాకర శాస్త్రి తెలుగు దేశంలో బాల బాలికలు పాడే పాటలు, పలికే మాటలు, చెప్పుకునే కథలు కొన్నింటిని సేకరించి 'భారతి' (1930) లో 'బాలభాష' అనే పేరుతో ప్రచురించారు. ప్రభాకరశాస్త్రిని కవిగా, చరిత్ర పరిశోధకులుగా, శాసనపరిశోధకులుగా, ప్రాచీనాంధ్ర సంకలన ప్రచురణకర్తగా, సంస్కృత రూపకానువాదకర్తగా, తాళపత్ర గ్రంథ వివరణ రచయితగా, అన్నమయ్య సంకీర్తన సాహిత్యోద్ధారకులుగా, అన్నమాచార్య ఉత్సవాల ప్రథమ ప్రారంభకులుగా తెలుగు ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారు. ఆయన తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయులు, తెలుగువారికి ప్రాతఃస్మరణీయులు.

# తెలుగు మాధ్యమమే ముద్దు




ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విజ్ఞానాన్ని తెలుసుకోవడం, తెలుసుకున్న జ్ఞానాన్ని అనుభవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించడానికి ఉపకరించే సాధనం మాతృ భాష. గతానికి వర్తమానానికి భవిష్యత్తుకు వారధి కూడా మాతృభాషే. భాష అనేది చరిత్ర గమనానికి, సామాజిక పరిణామానికి మూలాధారం. మాతృభాష అనగా శిశువుకు తల్లి ఉగ్గుపాలతో నేర్పినటువంటి భాష. ఈ మాతృభాష ప్రతి శిశువుకు సహజంగా ఎలాంటి ప్రయత్నం అవసరం లేకుండానే వస్తుంది. మాతృభాష ద్వారా నేర్చుకున్న విద్య సులభంగా అవగత మవుతుంది. అంతేకాక విద్యార్థిలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీస్తుంది. తద్వారా ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృ భాష ఎంతో సహాయకారిగా ఉంటుంది. ప్రాథమిక స్థాయిలో మాతృభాషా మాధ్యమం అనివార్యమైన అవసరమని భారత రాజ్యాంగం (అధికరణం 350 ఎ), కొఠారీ కమిషన్ చెప్పింది. 2010లో భారత ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీ స్థాయిలో వీలైనంత వరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం (2020) కూడా ఐదవ తరగతి వరకు మాతృభాష లోనే బోధన జరగాలి అని చెబుతోంది. అంతర్జాతీయ సంస్థలన్నీ- యునెస్కో, వరల్డ్ బ్యాంక్, వరల్డ్ డిక్లరేషన్ ఆన్ ఎడ్యుకేషనల్ ఫరాల్ (ఎఫ్ఎఫ్ఏ) జనరల్ అసెంబ్లీ లాంటి సంస్థలన్నీ పిల్లలకు ప్రాథమిక విద్యని మాతృభాషలో నేర్చుకునే హక్కుందని నిర్ధారించాయి. ప్రాథమిక స్థాయి వరకు తెలుగు మాధ్యమం లోనే విద్యాబోధన చేసి 6వ తరగతి తరువాత ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని, తెలుగు, ఆంగ్ల మాధ్యమాలు రెండింటినీ కొనసాగిస్తే ఎవరికి ఇష్టమైన మాధ్యమంలో వాళ్ళు విద్యాభ్యాసం చేస్తారనేది అనేకమంది వాదన.

వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో "మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు" అని చెప్పగలిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. "తెలుగుకు" పట్టిన ఈ "తెగులు" ఈనాటిది కాదు. కాలక్రమేణ, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దుకుంటోంది. ఆంగ్లమాధ్యమంలో చదివితే పిల్లలు గొప్పవారు కాగలరని, తెలుగు మాట్లాడితే చులకన అనే భావన వల్ల, ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగి, తెలుగు భాష నిరంతర నిర్లక్ష్యానికి గురి అవుతున్నది. తెలుగు భాషను నికోలే కొంటి "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని 1402 లోనే ప్రశంసించారు. పరభాష ద్వారా ప్రాథమిక తరగతుల విద్యార్థులకు పాఠాలు చెప్పే విధానం పూర్తిగా అశాస్త్రీయమని, కాలహరణ హేతువని, బావి పౌరులను బానిసలుగా చేస్తుందని విద్యా వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. పిల్లల సొంత ఆలోచనలను పెంపొందించడానికి, వారి సాంస్కృతిక బానిసత్వానికి మార్గం ఏర్పడుతుందని, విజ్ఞానానికి- విద్యార్థులకు మధ్య ఒక అడ్డుగోడలా సృష్టిస్తుందని, తమ చుట్టూ ఉన్న జీవిత విలువలను తెలియని విద్యార్థులను, విషయ పరిజ్ఞానం లోతుగా తెలీని, ఉపాధ్యాయులు చెప్పింది చెప్పినట్లు, నోట్సు కాపీ చేస్తూ, కంఠస్తం చేసే యంత్రాలుగా మారుస్తుందని విద్యాధికుల, మానసిక శాస్త్ర వేత్తల భావన. తనకు అర్థం కాని, సాధికారికత ఏమాత్రం చేకూర్చని భాషకు సంబంధించిన విషయాలను, బట్టి పట్టి తమ తల్లిదండ్రులను మురిపింప చేస్తూ, తమను తాము, తమ పోషకులను, మోసం చేసుకోవడం అవుతుందని విజ్ఞులు, ప్రాజ్ఞులు ఎంత మొత్తుకున్నా, అర్థం చేసుకునే వారు భూతద్దానికీ అగుపించడం లేదంటే అతిశయోక్తి లేదు...మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీ భాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృథా పరిచారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్ర శిక్ష విధించిన విషయం చరిత్ర చెప్తుంది. ఔరంగజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమర్రాజు లక్ష్మణరావు తెలుగులోకి అనుమతించడమే కాక, తన కాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబు లాగా మనలను తప్పు పడతా యని హెచ్చరించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేజీ నుండి పూర్తిగా ఆంగ్ల మాధ్యమం పెడదామన్న తాజా మాజీ సీఎం జగన్ ప్రభుత్వ నిర్ణయాన్ని, హై కోర్టు నిర్ద్వందంగా త్రోసి పుచ్చింది. ఇదైనా పాలకులకు గుణపాఠం కావాలి. ప్రైవేటు పాఠశాలలో తెలుగు మాధ్యమంలో, ప్రాథమిక విద్య దాదాపు కనుమరుగయింది. తెలుగు భాషకు.. తెలుగు తనానికి చోటు లేకుండా పోతున్నది. ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు "తెలుగు లెస్స" అన్న నానుడి దేశ భాష లందు "తెలుగు లెస్" అనే దురవస్థకు రాబోతోంది. తెలుగు రాష్ట్రాలలో తెలుగును నిర్లక్ష్యం చేస్తుంటే.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ, అహమ్మదాబాద్, సూరత్ లాంటి పట్టణాలలో, తెలుగు వారికోసం తెలుగు మాధ్యమ బడులు నడిపారు. ఇప్పటికీ అవి నడుస్తూనే ఉన్నాయి. అంతే కాదు, 2017లో కేంద్ర ప్రభుత్వ బళ్ళలో కూడా తెలుగు తప్పని సరి అని ప్రధాని అన్నారు కూడా. భారత తాజా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, "మాతృ భాష కళ్ళ వంటిది, పరాయి భాష కళ్ళద్దాల వంటిది, కళ్లు లేకుండా, అద్దాలు పెట్టుకోవడం వల్ల ఉపయోగం శూన్యం". అన్న మాటలను మననం చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# రికార్డుస్థాయిలో ఒకేరోజు 100 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం

**ఆగస్టు 28 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 100 మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు సుమారు రూ. 83.34 లక్షలు విలువైన చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారు వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారు. ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులుపడకూడదనే ఉద్దేశంతోనే 175 నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నాం : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తమ ప్రభుత్వ హయాంలో 2024 ఆగస్టు నుంచి ఇప్పటివరకు ఒక్క ఆత్మకూరు నియోజకవర్గంలో 381



కుటుంబాలకు 4.20 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేశాం: మంత్రి ఆనం.

# పాత పట్టిసీమ గ్రామంలో అన్నదాన కార్యక్రమం పాల్గొన్న.. . ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, కమిటీ సభ్యులు





**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 28** పోలవరం మండలం పాత పట్టిసీమ గ్రామంలో గత 46 సంవత్సర లుగా పాత పట్టిసీమ విజయ గణపతి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజు అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పోలవరం ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా గ్రామ, మండల, నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆయన స్వయంగా భక్తులకు వడ్డించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 4000 మంది భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోలోవిశెట్టి వీరబాబు, బండారు సత్యనారాయణ, తోట శ్రీను, సాధనాల నాగేశ్వరరావు, జి వాసు , నరేష్, కే నాగేశ్వరరావు, జి శివాజీ, ఎల్ రాము, వెంకటేశులు నాగు,బొరుసు.వి. అబ్బాయ్, గవర నాగేశ్వరరావు, మల్లాడి సురేష్, నునకాని నాగేశ్వరరావు, తెలగం శెట్టి రెడ్డియ్య, టి సూర్యచంద్రం, ఎల్. హరిబాబు, ధర్మేంద్ర, రమేష్, జయరాం, సురేష్, వరప్రసాద్, సీతయ్య, ఎల్. సురేష్, నునకాని రాంబాబు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అమర వీరులకు ఘన నివాళి

**పోడూరు, ఆగస్టు 28,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు ఆదేశిత ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరులు బాలస్వామి, రామకృష్ణ,విష్ణువర్ధన రెడ్డి ల 25వ వర్ధంతి సందర్భంగా పెనుగొండ గాంధీ బొమ్మ సెంటర్‌లో గురువారం నివాళి కార్యక్రమం నిర్వహించారు. 2000 సం. ఆగస్టు 28న బషీర్ బాగ్ వద్ద విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ జరిగిన ప్రదర్శనలో పోలీసు కాల్పుల్లో వీరు అమరులయ్యారన్నారని, "మీ త్యాగాలను వృథా చేయము, ప్రజల కోసం పోరాడుతాం" అంటూ నిరసన తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న మోడీ మరియు అదానీ అనుకూల విద్యుత్ సంస్కరణలు, ఛార్జీల పెంపు, చార్జీలు,స్మార్ట్ మీటర్లు వంటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ



చేశారు. సిపిఎం పెనుగొండ మండల కార్యదర్శి ఎస్కే పాదుషా మాట్లాడుతూ, అమరవీరుల పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల వరహాలు రెడ్డి,నాగిశెట్టి గంగారావు, మాదాసు నాగేశ్వరరావు, ఎస్ వెంకటేశ్వరరావు, నీలాపు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కుల విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు మహాసేన రాజేష్ మానుకోవాలి







**-గొంప శివకుమార్ యాదవ్**

**కాకినాడ ఆగస్టు 28 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడుజి మహాసేన రాజేష్ కులవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని ప్రత్తిపాడు నియోజకవర్గ బీసీవై పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి గొంప శివకుమార్ యాదవ్ ప్రత్తిపాడులో జరిగిన సమావేశంలో హెచ్చరించారు. బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ని విమర్శించే స్థాయి నీకు ఉందా అని అంటూ మీడియా సమావేశంలో ఫైరయ్యారు. తక్కెళ్లపాడులో శ్రీ కృష్ణుడి రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని పెట్టడాన్ని రామచంద్రయ్య యాదవ్ వ్యతిరేకిస్తే ఆ విగ్రహాన్ని తొలగించడం జరిగిందని,ఆ సందర్భంగా ఆయన సీఎం చంద్రబాబుకి,లోకేష్ కి కూడా ధన్యవాదాలు తెలియజేశారని ,కానీ నువ్వు ఆ అంశంపై కుల విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం సబబు కాదన్నారు. నీకున్న నోటి దురద వల్లే పి గన్నవరం ఎమ్మెల్యే టికెట్ కోల్పోయావని, ఇప్పటి వరకు నువ్వు బహుజనుల కోసం పాటుపడే వ్యక్తివి అనుకున్నామని, యాదవులను కించపరిచి మాట్లాడడంతో నీ నిజ స్వరూపం బయటపడిందన్నారు. యాదవులపై,మా అధినేత బోడె రామచంద్ర యాదవ్ పై నోరు జారి మాట్లాడితే సహించబోమన్నారు. రామచంద్ర యాదవ్ కి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, సనాతన ధర్మంపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన నువ్వు ఈరోజు వాళ్ళ ప్రాప్తి కోసం మా అధినేత రామచంద్ర యాదవ్ ని ఏకవచనంతో మాట్లాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవర శ్రీను,గజ్జి గోవింద రాజులు ,కుండల శ్రీను,వాకాడ కనకరాజు, కిలాడి శ్రీను, ఇసరపు నాగేంద్ర,మోరుకుర్తి శ్రీను,ఈపి లోవబాబు, తురాల మణికంఠ, పక్కుర్తి నాని,గారా బాబ్జి, కోన కళ్యాణం,బత్తుల శివకుమార్, బత్తుల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## సప్తగిరి లేఔట్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు...



**ఆగస్ట్ 28, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతిలో స్థానికంగా ఉన్న సప్తగిరి లేఔట్ లో వినాయక చవితి వేడుకలను 44వ వార్డు జనసేన అధ్యక్షులు సాయి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని శోభాయ మానంగా అలంకరించిన వినాయకుడికి సాయి యాదవ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక చవితి మండపానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన తిరుపతి జనసేన ఇన్చార్జి కిరణ్ రాయల్ వినాయకుడికి తమ మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సాయి యాదవ్ కార్యక్రమానికి విచ్చేసిన కిరణ్ రాయల్ను ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## చేగొండపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన

**ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి,బి.విజయ్ నాయక్ దంపతులు**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 28** పోలవరం మండలం చేగొండపల్లి గ్రామ పరిధిలో వినాయక చవితి పురస్కరించుకొని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, బి. విజయ్ నాయక్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద బుధవారం ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ్ నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దేవుడి పట్ల విశ్వాసం కలిగి, తోటివారికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి విజయ్ నాయక్ దంపతులను శాలువాతో సత్కరించారు. గ్రామస్తులు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి నేతను సన్మానించిన గణేష్ యువజన సంఘం సభ్యులు



**సిద్ధవటం ఆగస్టు 28** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సిద్ధవటం మండలం పెద్దపల్లి పంచాయతీలోని కొత్తిళ్ళు, ఎగువ హరిజనవాడ,దిగువ హరిజనవాడలో నెలకొల్పిన బొజ్జ గణపయ్యలను టిడిపి సీనియర్ నేత కాడే చెంచయ్య నాయుడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణేష్ యువజన సంఘం సభ్యులు ఆయనకు పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. చెంచయ్య నాయుడు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని,ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని,ప్రజలందరికీ వినాయకుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లంగార్ల జనార్ధన్, పెద్దపల్లి కార్తీక్, పెద్దపల్లి ప్రవీణ్, పెద్దపల్లి వెంకటసుబ్బయ్య,పెద్దపల్లి శ్రీకాంత్,పెద్దపల్లి నవీన్, నాగి పోగు ఉదయ్ భాస్కర్, చలంగార్ల అశోక్, చలంగార్ల రాజేష్, మాచనూరు పవన్, నాగిపోగు ప్రేమ్చంద్, నాని,నిత్యపూజయ్య, శ్రీనివాసులు, నాగబాబు సుబ్బయ్య, రామయ్య, వెంకటయ్య,వెంకటసుబ్బయ్య, పాలయ్య అఖిల్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకు పని చేయాలి.

**విద్యుత్ ఉద్యమ అమరవీరుల సంస్కరణ దినం సందర్భంగా మాట్లాడుతున్న కామ్రేడ్మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్.**



**పోడూరు, ఆగస్టు 28,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** గత 25 ఏళ్ల క్రితం జరిగిన విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను నిత్యం స్మరించుకుని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ అన్నారు. విద్యుత్ ఉద్యమ అమరవీరుల సంస్కరణ దినం సందర్భంగా గురువారం ఆచంట కచేరి సెంటర్లో కామ్రేడ్ ప్రేరేప మృత్యుంజయుడు స్థూపం వద్ద ప్రతిజ్ఞ దినం పాటించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యమ అమరవీరులు కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన రెడ్డి, బాలస్వామి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజగోపాల్ మాట్లాడుతూ కుటమీ ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న విద్యుత్ బారాలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ఆదాని కంపెనీ స్మార్ట్ మీటర్లను, టిడిపి కూటమి ప్రభుత్వం కూడా ప్రజలపై బలవంతంగా రుద్దుతుందని, ఫలితంగా ప్రత్యేకించి పేద మధ్యతరగతి ప్రజల చిన్న మధ్య తరహా పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు, నేతలు తలుపురి బుల్లబ్బాయి, బండి రంగారావు, నెక్కంటి కృష్ణమూర్తి,మన్నే బ్రహ్మయ్య, ఆచంట పెద్దరాజు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులకు నివాళర్పిస్తున్న సిపిఎం నేతలు.



**పోదూరు, ఆగస్టు 28,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**ప్రజల కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరులు బాలస్వామి రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా వరదల పాలెం సెంటర్ లో గురువారం నివాళి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం కన్వినింగ్ కమిటీ సభ్యుడు బి. విజయకుమార్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 25 సంవత్సరాల క్రితం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రపంచ బ్యాంకు ఆదేశా అనుసారం ఈ రాష్ట్రంలో విద్యుత్ నమస్కారనాలు ప్రారంభించి రాష్ట్ర ప్రజానికం మీద పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు వ్యతిరేకంగా తొంబై రోజులు పాటు ఈ రాష్ట్రంలో 9 పాము పక్ష పార్టీలు ప్రత్యక్షంగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన సంఘాలు పెద్ద ఎత్తున ప్రభుత్వం వెనక్కి తగ్గకపోవడంతో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న హైదరాబాదులో ఆగస్టు 28వ తేదీన లక్షలాదిమందితో నిరసన కార్యక్రమం నిర్వహించారని ఆ కార్యక్రమాన్ని అనుచడానికి పోలీస్ శాఖను ఉపయోగించి గుర్రాలతో తొక్కించి నీటి విరంగులతో లాటి చార్జీలతో బషీరాబాద్ లో గనరంగం సృష్టించిందని ప్రజలు వెనక్కి తగ్గపోవడంతో పోలీస్ కాలుకులకు తెగబడి వేలాది మందికి గాయాలు అయ్యాయని ముగ్గురు అమరులయ్యారని వారు తెలిపారు.. "మీ త్యాగాలను వృథా చేయము, ప్రజల కోసం పోరాడుతాం" అంటూ నిరసన తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న మోడీ మరియు అదానీ అనుకూల విద్యుత్ సంస్కరణలు, ఛార్జీల పెంపు, చార్జీలు,స్మార్ట్ మీటర్లు వంటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. అమరవీరుల పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైస్ మిల్లు మేస్త్రి బి. నాగరాజు, సిహెచ్. నాగరాజు, బి. సుబ్బారావు, ఎం .ధర్మయ్య ,బి.వెంకట్రావు, మాదాసు గోపి, పి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను దర్శించికున్న గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర





**అనకాపల్లి ఆగస్టు 28 ప్రజా జ్యోతి ప్రతినిధి** అనకాపల్లి పట్టణంలో వినాయక చవితి పండుగ సందర్భంగా పలు ప్రాంతాల్లో కమిటీ ఆహ్వానం మేరకు గణనాధులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర దర్శంచికొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం వినాయకచవితి ఉత్సవాలలో భాగంగా వినాయక మండపాలకు ఉచిత కరెంటు అందించడం శుభపరిణామమని,గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి హయాంలో గణేష్ ఉత్సవాలు చేసుకోవాలంటే అనేక ఆంక్షలు ఉండేవని,ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా ఉత్సవాలు జరపుకుంటున్నారని,ప్రతి వినాయక మండపం వద్ద వినాయక నిర్వాహకులు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగ లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ,కాండ్రేగుల దుర్గా ప్రసాద్,దాడి జగన్,పొలిమేర ఆనంద్,పి డి ప్రసాద్,బీటీ కుమార్,బుద్ధ జోగినాయుడు,అనకాపల్లి మోహన్,అధిక సంఖ్యలో వినాయక భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ కార్యసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**బద్వేల్ ఆగస్టు 27 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణం శ్రీ వాసవి కాంప్లెక్స్ నందు వినాయక చవితి పండుగను పురస్కరించుకుని స్థానిక శ్రీ కార్యసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో వినాయక చవితి సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు, సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో మీరు చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని గణనాథుడిని భక్తి, శ్రద్ధలతో నవరాత్రులు పూజలు నిర్వహిస్తే వ్యాపారాలలోనూ ప్రతి పనిలోనూ విఘ్నాలను తొలగించి మము కాపాడు రావయ్య అంటూ ఆ గణనాథుని వేడుకుంటూ ప్రతి ఒక్కరూ పూజించడానికి భక్తులు సిద్ధమవుతున్నారని వారన్నారు. విగ్రహానికి సహకరించిన సాయ హేరంబ ఫ్యాషన్స్ అధినేత ఉపాధ్యాయులు అయ్యపూ రమణయ్య మరియు వారి కుటుంబ సభ్యులు పూజలకు హాజరైన భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జాయింట్ సెక్రటరీ సగళ గోవిందస్వామి, సునీల్ కుమార్, గుబ్బ వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులు శ్రీరాములు, దర్శి సుబ్రహ్మణ్యం మరియు మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కెవి సుబ్బారావు, మాజీ సెక్రెటరీ కొలిశెట్టి నాగరాజు, కొప్పరపు వైభవ్ ప్రసాద్, ఇమ్మిడిశెట్టి చంద్రశేఖర్, అత్యధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు మరియు భక్తులు స్వామివారిని దర్శించుకుని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# శ్రీ శ్రీ శ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి సన్నిధిలో శ్రీ వరసిద్ధి వినాయక చవితి వేడుకలు



**బద్వేల్ ఆగస్టు 27 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలం నక్కల గండి సమీపంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి సన్నిధిలో వినాయక చవితి సందర్భంగా శ్రీ సాయి వసుధ ట్రస్ట్ చైర్మన్ వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి పండగ సందర్భంగా అమ్మవారికి, గణపతికి ప్రత్యేక పూజలు , అభిషేకాలు హెూమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుడిని భక్తితో పూజిస్తే తలపెట్టిన ఏ కార్యంలో అయినా ఆటంకాలు, ఇబ్బందులు లేకుండా విజయం సాధిస్తారని నమ్మకం. అందుకే గణేష్ చతుర్థి పండుగ రోజు విఘ్నహర్త అయిన వినాయకుడి పూజ ఘనంగా చేస్తారు. ప్రతి ఏడాది భాద్రపద మాసంలో వినాయక చవితి పండుగ వస్తుంది. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో మీరు చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు. గణనాథుడిని భక్తి, శ్రద్ధలతో నవరాత్రులు ప్రత్యేకంగా పూజిస్తారు. విఘ్నాలను తొలగించి మము కాపాడు రామయ్య అంటూ గణనాధుని పూజించడానికి భక్తులు సిద్ధమవుతున్నారు అలాగే ఇక్కడి శనీశ్వరుడు శివలింగానికి మరియు పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో కూడా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడపకు చెందిన రవిశంకర్, నిమ్మకాయల రామచంద్రారెడ్డి లక్ష్మీదేవి న్యాయవాది కృష్ణ, ట్రస్ట్ మేనేజర్ ఆరిఫ్, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## నేతాజీ నగర్లో వేడుకగా వినాయక చవితి వేడుకలు




**ఆగస్ట్ 28 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుచానూరు పంచాయతీ పరిధిలోని నేతాజీ నగర్లో వెలసిన విజయ గణపతి ఆలయంలో బుదవారం వినాయక చవితి వేడుకలు అత్యంత వేడుకగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన ఈ ఆలయంలో బీజేపీ మహిళా నాయకురాలు యం. పుష్ప రెడ్డి నేతృత్వంలో స్వామివారికి ప్రత్యేక అలంకారం చేసి పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా స్వామి వారికి హెూమం,అభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, పలు రాజకీయ పార్టీల నేతలు, స్థానికులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు స్వామి వారి తీర్థ, అన్న ప్రసాదాలు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ నిర్మాణం చేపట్టి ఎన్నో ఏళ్లు గడిచినా ప్రారంభానికి నోచుకోకపోవడంతో సనాతన హిందూ ధర్మ ప్రతినిధి పుష్ప,ముని రామ్ రెడ్డి దంపతులు చొరవచూపి వినాయక చవితి రోజున ఈ ఆలయాన్ని ప్రారంభించారు. దీంతో స్థానిక నేతాజీ నగర్ వాసులు సంతోషం వ్యక్త పరుస్తున్నారు. పలువురు పుష్ప, మునిరామి రెడ్డి దంతులను అభినందించారు.

## మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో నిరాశ్రయులకు, పండ్లు, బిస్కెట్లు పంపి నీ



**సిద్ధవటం ఆగస్టు 28** సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో కొత్త మాధవరం గ్రామానికి చెందిన మేరువ నాగేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గురువారం ఆలయాలు, బస్టాండు తదితర ప్రాంతాలలో వుండే నిరాశ్రయులకు, యాచకులకు, వృద్ధులకు ఎనర్జీ డ్రింక్స్, పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనఊరికోసం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్, ఉప్పల రామక్రిష్ణ, పుత్తా సుధీర్ రాయల్, సామల చెంగయ్య తదితరులు పాల్గొన్నారు

## మాధవరం-1లో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



**సిద్ధవటం ఆగస్టు 28** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని సిద్ధవటం మండలం మాధవరం-1లోని శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి ఆలయంలో గురువారం గణేష్ యోజన సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సలేషన్ బహుమతులను కమిటీ సభ్యులు అందజేశారు.

## పేద ఇంట్లో వెరిసిన విద్యా కుసుమం


**పెండేకల్లు ఆర్ఎస్ లో కూలి పని చేసుకునే బోయ తిమ్మక్క కుమారుడు బోయ చిన్న హనుమంతుకు టీచర్ ఉద్యోగం ఆనందంలో తల్లి తిమ్మక్కకుటుంబం**





**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ గ్రామంలో కూలీ పనికి పోయే బోయ తిమ్మక్క కుమారుడు బోయ చిన్న హనుమంతకు ఉపాధ్యాయ ఎస్ జి టి పోస్ట్ కు ఎంపికయ్యారు. దీంతో ఆ కుటుంబం ఆనందంలో ముంచెత్తింది. తుగ్గలి మండలము పెండేకల్లు ఆర్ఎస్ గ్రామానికి చెందిన బోయ తిమ్మక్క గత కొన్ని సంవత్సరాల నుండి కూలి పని చేస్తూ జీవనం సాగిస్తుంది. ఈమెకి ఎనిమిది మంది కుమారులు ఇద్దరు కుమార్తెలు సంతానం. ఎనిమిది ఎనిమిదో వాడు బోయ చిన్న హనుమంత టిటిసి పూర్తి చేసుకుని గతంలో జరిగిన మెగా డీఎస్సీలో పరీక్ష రాయడం జరిగింది. దీంతో బోయ హనుమంతు 1255 రాష్ట్ర ర్యాంకును సాధించారు.బిసి లో 64.53014 మార్కులో రావడంతో బీసీఏ కోటాలో ఎంపిక కావడం జరిగింది.. పేద కుటుంబంలో పుట్టిన బోయ చిన్న హనుమంతు ఎస్జిటిలో ఉద్యోగం సంపాదించడం ఆ కుటుంబంలో ఆనందం లో ముంచేత్తారు. బోయ చిన్న హనుమంతు ఎస్జిటిలో టీచర్ పోస్ట్ కావడంతో పెండేకల్లు ఆర్ఎస్ గ్రామానికి చెందిన ప్రజలు హర్షం వెలిబుచ్చారు.

## వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్



**తాళ్లపూడి, ఆగస్టు 28, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం అన్నదే వరపేట గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఆ గణనాథు ని చల్లని ఆశీస్సులు ఎల్లవేళలా గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి. ఆశిష్ లాల్,సాజబిల్లి సన్యాసిరావు , గర్భాడ ఈశ్వ రరావు, ఉత్సవ కమిటీఅధ్యక్షుడుసువ్వాడి.రమణ, జిల్లా తెలుగు యువత నాయకులు నామా. సురేంద్ర కుమార్, సిద్ధన, రాధాకృష్ణ, దండన.రమేష్ మరియు గ్రామ పెద్దలు,ఉత్సవ కమిటీ, యూత్ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం విద్యుత్ బారాలు తగ్గించకపోతే మరో బషీర్ బాగ్ ఉద్యమం తప్పదు

వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్తు మృతవీరులకు నివాళి.

**బద్వేల్ ఆగస్ట్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద 2000 సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ చార్జీల వ్యతిరేక పోరాటంలో బషీర్ బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి. వీరశేఖర్, సిపిఐ(యం) పట్టణ కమిటీ సభ్యులు యం.చిన్ని, సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు ఎస్. చంద్రశేఖర్ లు సంయుక్తంగా మాట్లాడుతూ 2000 సం,, ఆగస్టు 28న విద్యుత్ ఉద్యమంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా అప్పటి టిడిపి ప్రభుత్వం ఉద్యమకారులపై పోలీసు కాల్పులకు ఆదేశాలిచ్చింది. ఆ కాల్పుల్లో ఉద్యమ కార్యకర్తలు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి చనిపోయారు. ఆ రోజున చంద్రబాబు ప్రభుత్వం దుర్మార్గంగా ఉద్యమకారులపై గుర్రాలతో తొక్కించి దాడి చేసి, ఉద్యమ నాయకులను భౌతికంగా హింసించడానికి సిద్ధపడింది. ఉద్యమం కారణంగా చంద్రబాబు ప్రభుత్వం మరియు ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలను పెంచే సాహసం చేయలేదు. విద్యుత్తు రంగంలో ప్రపంచ బ్యాంకు సంస్కరణల అమలు పక్కకు పోయింది. 2000 సం,, ఆగస్టు 28 విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా హైదరాబాదులో జరిగిన పోరాటంలో మరణించిన మృతవీరులకు బద్వేలు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన మీకు మా విప్లవ జోహార్లు మీ త్యాగాలను వృధా కానివ్వబోమని మీరు చూపిన సమరశీల పోరాట బాటలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న మోడీ-ఆదాని అనుకూల విద్యుత్ సంస్కరణలు, పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీలు, స్మార్ట్ మీటర్లు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పి. బాలు, పట్టణ నాయకులు నాగరాజు, పి.వి. రమణ,పి. వెంకటరమణ, ఎన్.నాగేశం, ప్రభాకర్, విజయమ్మ సిపిఐ (ఎం) పట్టణ కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ కైరున్ బీ, సగిలి రాయప్ప, పసుపుల మోక్షమ్మ, చెప్పాలి సుబ్బరాయుడు,బాబు, నాయకులు ఆదిల్,ఫాతిమా, బాలస్వామి సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పట్టణ నాయకులు అనిల్, బాబు, రామరాజు, నారాయణ, జయపాల్, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర పిలుపు మేరకు పెంచిన విద్యుత్ చార్జీలను,స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి





**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం లో అంబేద్కర్ విగ్రహం నందు సిపిఐ రాష్ట్ర పిలుపు భాగంగా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి సూరా రెడ్డి హనుమేష్ అధ్యక్షత న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్ పాల్గొన్నారు ఈ కార్యక్రమమును ఉద్దేశించి వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో కరెంట్ ఉద్యమంలో ప్రాణాలర్పించిన రామకృష్ణ ,బాలస్వామి ,విష్ణువర్ధనరెడ్డి ,వారి త్యాగాలను మర్చిపోమని ఇప్పుడు ప్రభుత్వం అవలంబిస్తున్న స్మార్ట్ మీటర్ల ఉద్యమాన్ని ఈ దేశాన్ని అదాని అంబానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగం చేస్తున్న నరేంద్ర మోడీ కి వత్తాసు పలుకుతున్న చంద్రబాబునాయు గతంలో ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న రోజుల్లో స్మార్ట్ మీటర్లని పగలగొట్టండి అని ప్రభుత్వం లోకి వచ్చిన తర్వాత తక్షణమే స్మార్ట్ మీటర్లు ఎత్తివేస్తామని హామీ ఇవ్వడం జరిగింది కాగా ఇప్పటిదాకా స్మార్ట్ మీటర్లు కరెంట్ చార్జీలు పెంచుతూ మరో కరెంటు ఉద్యమాన్ని వామపక్ష పార్టీ పోరాడడానికి సంసిద్ధం కావాలని వారు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరేంద్ర నాగరాజు కాశి పెద్దయ్య మద్దిలేటి మల్కన్నా ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి వినోదు నూరు చిరంజీవి వెంకట్రాంరెడ్డి రంగన్న సుంకన్న రాతన భాష తుగ్గలి రాముడు నబి సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

# ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు,





అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదు,
ఉపాధి హామీతో పేద ప్రజలు లాభపడాలి
గత ప్రభుత్వంలో మాదిరి దోచుకుంటామంటే కుదరదు
అధికారులు కూడా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు.
రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తిని సన్మానించిన పంచాయతీరాజ్ డి ఈ ఇంజనీరింగ్ అధికారులు, మరియు ఏ పి డి ఉపాధి హామీ సిబ్బంది.

**రాజంపేట ఆగస్టు 28 ప్రజాజ్యోతి** జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు మంచి జరగాలని, అలా కాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని, అవకతవకలకు పాల్పడితే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు అధికారులను హెచ్చరించారు. గురువారం రాజంపేట సమీపంలోని బోయినపల్లి ప్రాంతంలో జరిగిన సమావేశంలో ఆయన అధికారులకు పలు సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. గత ప్రభుత్వంలో లాగా ఎలా పడితే అలా ఉపాధి హామీ పథకాన్ని పక్కదారి పట్టించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని, అవినీతికి ప్రోత్సహించే అధికారులకు కూడా ఇబ్బందులు తప్పవని ఆయన హెచ్చరించారు. పేద ప్రజలకు మంచి చేసేందుకు ప్రవేశపెట్టిన పథకాన్ని కొందరు పక్కదారి పట్టిస్తూ భారీగా లాభ పడుతున్నారని, అతి త్వరలోనే ఆ అవినీతిని అరికట్టి పేద ప్రజలకు మంచి చేసేలా చర్యలు ఉంటాయని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రతి ప్రభుత్వ పథకాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా అమలు చేయాలని, అలా అమలు చేసే అధికారులకు తాము అండగా ఉంటామని, అలా కాకుండా అవకతవకలకు పాల్పడితే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన తెలియజేశారు. గ్రామాలలో అభివృద్ధిపై దృష్టి సారించాలని, ఉపాధి హామీ ద్వారా గ్రామాలలో చేపట్టే పనులు ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని, కేవలం పని పెట్టాలని ఎక్కడపడితే అక్కడ పెట్టి ఉపయోగం లేని పనులు చేయడం వల్ల అటు డబ్బు ఇటు సమయం వృధా అవుతుందని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా 2014 సంవత్సరం నుండి 2019 వరకు ఉపాధి హామీలో జరిగిన కొన్ని పనులకు 2019 వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ పనులను ఆన్లైన్లో నుంచి తీసివేయడం ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం జరిగినది. అలాంటిది 2024 కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అవి తిరిగి బిల్లులు చెల్లించాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు చెల్లించాలని ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీ డి ప్రతాప్, పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాసులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఏపీవో లు, ఉపాధి హామీ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొనడం జరిగినది.

# జై జై గణేశా.... జయములవ్వు గణేశా


- ఘనంగా నాయుడు వీధిలో వినాయక నవరాత్రులు
- విద్యుత్ దీపాలంకరణతో కళకళలాడిన పురవీధి

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** వినాయక చవితి నవరాత్రి వేడుకలు పొందూరు మండల కేంద్రంలో నాయుడు వీధిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండవ రోజు గురువారం నాడు పురోహితులు కూన పులి రామకృష్ణ శర్మ వేద మంత్రోర్చన లతో జరిగిన పూజా కార్యక్రమాల్లో మహిళలు, చిన్నారులు పాల్గొని గణనాధుడిని వేడుకున్నారు.గత 28 సంవత్సరాలుగా యంగ్ స్టార్ యూత్ క్లబ్ అధ్యక్షులు ,శ్రీ పైడితల్లి ఆలయ కమిటీ చైర్మెన్ దివంగత అక్కలనాయుడు మాస్టర్ కాలం నాటి ఈ వినాయక చవితి ఉత్సవాలు ప్రతీ ఏటా వైభవంగా జరుగుతున్నాయి. ఆయన తదనంతరం సభ్యులు వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తుండగా, ఈ ఏడాది కూడా అదే రీతిలో ఉత్సవాలను నిర్వహించారు.. విద్యుత్ దీపాలంకరణ తో పురవీధి



కళకళలాడింది. జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ ఆ ప్రాంగణం అంతా మారుమ్రోగింది.

## పామిడి శ్రీ వాల్మీకి వినాయక ఫ్రెండ్స్ సర్కిల్ వరసిద్ధి వినాయక వ్రతం...



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి...** పామిడిలో బృందావన వినాయకునికి ఈవాళ విశేష పూజలు చేశారు. వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక వ్రతం ఆచరించారు. పంచామృత, సుగంధ, సర్వ నిర్వహించారు. నూతన వస్త్ర ధారణ, ఆకుపూజ, శోభయమానంగా పుష్ప అలంకరణ, కుడుములు మాలలతో అలంకరణ చేశారు. అనంతరం పుష్పార్చన ఏకవింశతి పత్ర, గరిక పూజలు చేశారు. దుపదీప, ఫల, తంబుళాలు, పిండి వంటలు సమర్పించి అన్నదాన కార్యక్రమం జరిపించడం జరిగింది మంగళ హారతి గావించారు..

## పలు వినాయక మండపాలు సందర్శించిన ప్రణీత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు




**ఆగస్టు 28 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** తిరుపతిలో స్థానికంగా ఉన్న పలు వినాయక భజన మండలాలను వారి కోరిక మేరకు ప్రణీత్ ఫౌండేషన్ అధినేత ప్రణీత్ పెనుమాదు సందర్శించి తన మొక్కలు చెల్లించుకున్నారు. తిరుపతిలో పలుచోట్ల వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్న విషయం విధితమే ఈ క్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రణీత్ ఫౌండేషన్ అధినేత ప్రణీత్ పెనుమాదు పలు వినాయక మండపాలను దర్శించుకున్నారు. అలాగే కొన్ని చోట్ల అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణీత పెనుమా దు మాట్లాడుతూ విజ్ఞాన తొలగించే వినాయకుని కృపాకటాక్షాలు ఎల్లవేళలా తిరుపతి ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు. అలాగే అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే నానుడిని నిజం చేస్తూ పలచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరమని అటువంటి కార్యక్రమంలో పాల్గొనడం వినాయకుని కృపవల్లే సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఫౌండేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మలను కలిసిన ఆగర్రు సొసైటీ చైర్ పర్సన్ జాన్ డేవిడ్ రాజు.



**పాలకొల్లు ఆగస్టు 28 ప్రజాజ్యోతి ప్రతినిధి :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం ఆగర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ చైర్పర్సన్ మేడిది జాన్ డేవిడ్ రాజు, పర్సన్లు పెన్వెచ్చ సూర్యనారాయణ రాజు, పోలినాటి నాగేశ్వరరావు మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు.త్రిషభ్య కమిటీలో తమకు అవకాశం కల్పించినందుకు మంత్రి నిమ్మలకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందించాలని నూతన కమిటీ ప్రతి నిధులను కోరారు.

## వైభవంగా ప్రారంభమైన వినాయకుని నవరాత్రి వేడుకలు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో శ్రీరామ్ నగర్ కాలనీ ,వస్త్ర పురి కాలనీ ,కుమారపు పేట ,కిలారి పేట , గునాన పేట , మన్నె పేట ,లక్ష్మీ పురం గ్రామాలలో వినాయక నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామ పురోహితులు గన్నవరపు రాంబాబు వేద మంత్రోర్చన లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు , మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జై గణేశా ...జై జై గణేశా అంటూ సందడి చేశారు. వినాయకుడు కొలువుదీరిన మండపాలను అత్యంత సుందరంగా అలంకరించారు.

## కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది.



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 28** కర్నూలు తోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అక్రమ అరెస్టులు చేస్తున్నారని. వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు సువర్ణ రెడ్డి తెలిపారు కర్నూల్ పట్టణంలోని ఎస్వీ కాంప్లెక్స్ సమావేశం మందిరంలో వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సువర్ణ రెడ్డి న్యాయవాది సత్యనారాయణమ్మ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం పై దృష్టి పెట్టకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో హైకోర్టు కు చర్యలు చేపట్టి కర్నూలు న్యాయ రాజధానిగా చేయాలన్న సంకల్పం వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు ట్రిబ్యునల్ ను కర్నూలు కు తీసుకొచ్చి. జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు కు శంకుస్థాపన చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో జూనియర్స్ న్యాయవాదులకు 5 వేల స్టైఫండ్ ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు జూనియర్ న్యాయవాదులకు 5 వేల నుండి 10 వేలకు పెంచుతామని చెప్పి ఇప్పటికీ అమలు చేయడం లేదు. అన్నారు న్యాయవాదుల సంక్షేమ కోసం 100 కోట్ల రూపాయల నిధి కేటాయించి తక్షణమే కర్నూలు లో హైకోర్టు ఏర్పాటు చేసి న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు

# దశాబ్దాలుగా అర్హులైన దివ్యాంగుల పింఛన్లు తొలగించవద్దు





**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 28** కర్నూలు ప్రభుత్వం మాపై సానుభూతి చూపాలని అవయవాల లోపాలతో ఉన్న దివ్యంగులను ఆదుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి. దివ్యాంగులకు విద్యా ఉద్యోగాలలో ఉన్న 4% రిజర్వేషన్లను 6% పెంచి వీరి ఉద్యోగాల వయోపరిమితి 50 సం రాలుకు పెంచాలి. దివ్యాంగులకు స్థానిక సంస్థలలో ఇతర రాష్ట్రాల తరహాలో 5% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి. ఆంధ్రప్రదేశ్లో దివ్యాంగుల కు ప్రస్తుతం పింఛన్ల అర్హత 40% ఉన్నది ఈ శాతాన్ని 30% నికి సవరణ చేసే 30% పర్సంటేజ్ ఉన్న వికలాంగులను పింఛన్లకు అర్హులుగా గుర్తించేందుకు ప్రభుత్వం కొత్త జీవోను తీసుకురావాలి. మన రాష్ట్రంలో మానసిక శారీరకంగా పుట్టుకతో వికలాంగులై కన్నవారి ఆదరణ లేక ఎంతోమంది ఒంటరిగా స్వశక్తితో బ్రతుకుతున్నారు, ప్రభుత్వం ఇస్తున్న పింఛనుతో కుటుంబాన్ని పోషించుకుంటూ చాలీదాలక నానా ఇబ్బందులు పడుతూ జీవించేవారు కొందరు, మరికొందరైతే ఆరోగ్యరీత్య వైద్యానికి మందులకు ప్రభుత్వం ఇస్తున్న పింఛను చాలక యాచక వృత్తితో జీవించుచున్నారు, రోడ్డు ప్రమాదాలలో ఆరోగ్య సమస్యలు తలెత్తి అవయవాల లోపాల తో మరికొందరు ప్రభుత్వం ఇచ్చే పించను పోందుతున్నారు, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 1,20,000 లపై చిలుకు దివ్యాంగుల పింఛన్లను విదారణ పేరుతో తొలగిస్తూ వారి ఇంటికి నోటీసులు జారీ చేసింది. ఈ విచారణలో 40% పర్సంటేజీ నుంచి 100% ఉన్న దివ్యాంగుల పింఛన్లను దారులు ఉన్నారు, పింఛన్లలో పర్సెంటేజీల వ్యత్యాసాలను సరిదిద్ది ఏఒక దివ్యాంగుని పింఛను కూడా తొలగించుకోకుండా చూడాలని అర్హులైన అందరికీ పింఛను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాం 40 శాతం నుండి దివ్యంగుల పింఛన్లకు అర్హులని జీవో జారీ చేశారు, ఆ జీవో ప్రకారం రెండు దశాబ్దాలుగా పింఛన్ పొందుతున్నా దివ్యాంగులను విచారణ పేరుతో పించన్ తొలగించడం జరిగింది. అవయవాల లోపంతో 40 శాతానికి లోబడి పింఛన్ కు అర్హులు కాని దివ్యాంగులు ఎందరో ఉన్నారు, అయితే ప్రభుత్వం 30% పర్సెంటేజీతో అర్హత కల్పించడం ద్వారా ఎంతో మందిని దివ్యాంగులను ఆదరించిన వారవుతారు, దీనిపై ప్రభుత్వం వారి స్థితిగతులను చూసి ఆక్కున చేర్చుకొని పాత పింఛన్లను తొలగించుకోకుండా కొత్త పింఛన్లకు 30% పర్సెంటిజ్ తో కొత్త జీవో ను జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దివ్యాంగుల పక్షాన ఏపీ ఎమ్మార్పీఎస్ కోరుతుంది. దివ్యాంగుల విద్యా ఉద్యోగాల రిజర్వేషన్లను 4% నుండి 6% పెంచాలని ప్రభుత్వానికి డిమాండ్! ఆంధ్రప్రదేశ్ లో పుట్టుకతో అవయవవాలలోపాల వల్ల దివ్యాంగులైన యువతీ యువకులు రోడ్ల ప్రమాదాల వలన ఆరోగ్య సమస్యలు తలెత్తి దివ్యాంగుల జాబితాలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఉద్యోగాలలో 4% రిజర్వేషన్లను 6% పెందాలని, ప్రస్తుతం ఉన్న జీవో ప్రకారంగా వారికి వచ్చే వారికి వచ్చే 4% రిజర్వేషన్ల సకాలంలో ఉద్యోగాలు రాక వయోపరిమితి దాటి అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. వీరి యొక్క ఉద్యోగ వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలి, ప్రస్తుతం వీరికి రిజర్వేషన్లు చాలక పోవడంతో యువతీ యువకులు అర్హత కలిగిన వారు నిరుద్యోగులుగా ఉన్నారు, దివ్యాంగులకు కొన్ని ఉద్యోగాలకు అతి తక్కువ చదువు వారికి ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4) ప్రకారం రిజర్వేషన్లు 50% దాటరాదని సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధన ఉన్నది, కానీ దివ్యాంగులకు ఈ నిబంధనకు మించి కూడ ప్రత్యేక రిజర్వేషన్లు ఇవ్వవచ్చునని సాక్షాత్తు సుప్రీంకోర్టు 2/10/ 2009న తేల్చి చెప్పింది, దీని ప్రకారంగా ప్రస్తుతం వీరి జనాభా దామాషా ప్రకారం 6% పైబడి రిజర్వేషన్లు పెంచి అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో

# బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యంకు ఎమ్మెల్యే పితాని సత్కారం

**ప్రముఖులతో కలిసి సాలువా, పుష్పగుచ్ఛంతో అభినందనలు**

**ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం సారథ్యంలో మరింత అభివృద్ధి**

**ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తో పాటు ప్రముఖులు కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు**



**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు, ఆగస్టు 28 :** టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాజీ మంత్రి, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ ఛైర్మన్, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, రెడ్డి అనంత కుమారి దంపతులను అభినందించారు. పలువురు ప్రముఖులు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శు భాకాంక్షలు అందజేశారు. ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ రెడ్డి సుబ్రహ్మణ్యం తన అనుభవం, కృషితో బీసీ వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో కార్పొరేషన్ మరింత చురుకుగా పనిచేస్తుందని, సామాజిక న్యాయం సాధనలో ముఖ్యపాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, టీడీపీ కార్యకర్తలు, అనేకమంది అభిమానులు పాల్గొన్నారు.

# అయినంపూడి శ్రీదేవి బిజెపి జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలంటూ డిమాండ్

**పోడూరులో సమావేశమైన బిజెపి మండల సీనియర్ నాయకులు**

**పార్టీ మండల నాయకుల అభిప్రాయాలకు వ్యతిరేకంగా మండల కమిటీ ఏర్పాటు**

**రాష్ట్ర, జిల్లా నాయకులు దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాని వైనం**

**కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ సైతం పట్టించుకోవటం లేదని ఆవేదన**



**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు, ఆగస్టు – 28 :** అయినంపూడి శ్రీదేవి బిజెపి జిల్లా అధ్యక్ష పదవికి వెంటనే రాజీనామా చేయాలని పోడూరు మండల సీనియర్ నాయకులు డిమాండ్ చేశారు. బిజెపి పోడూరు మండల కమిటీని అప్రజాస్వామికంగా ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ, నిరంకుశ ధోరణిని తీవ్రంగా ఖండిస్తూ గురువారం పోడూరు శివాలయం వద్ద బిజెపి గ్రామ అధ్యక్షుడు గుత్తుల వెంకటేశ్వర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల మాజీ ఉపాధ్యక్షులు జవ్వాది నానాజీ, మండల మాజీ జనరల్ సెక్రెటరీ నిల్లా కోట మల్లేశ్వరరావు, తదితర నాయకులు మాట్లాడుతూ పోడూరు మండల అధ్యక్ష పదవి అప్రజాస్వామికంగా నిరంకుశ ధోరణిలో కమిటీ ఏర్పాటు చేశారన్నారు. జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పుల్లాజీ, ఉపాధ్యక్షుడు చెల్లుబోయిన మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారన్నారు . సీనియర్ కార్యకర్తల అభిప్రాయాలు పరిగణించలేదని, సమావేశంలో చర్చ లేకుండానే కార్యకర్తల అభిప్రాయాలకు వ్యతిరేకంగా జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి ఏకపక్ష నిర్ణయంతోనే మండల అధ్యక్ష ఎన్నిక జరిగిందన్నారు. దీనితో సీనియర్ నాయకులు, కార్యకర్తలు విభేదించారన్నారు. అయినప్పటికీ నా నిర్ణయాన్ని కాదనడానికి వీలులేదని జిల్లా అధ్యక్షురాలు కార్యకర్తల్ని భయపెట్టి మండల కమిటీని ఏర్పాటు చేయడం సరికాదని విమర్శించారు. రాష్ట్ర, జిల్లా నాయకుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లిన ఎటువంటి పరిష్కారం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ దృష్టికి తీసుకుని వెళ్ళినా పట్టించుకోలేదని వాపోయారు. కార్యక్రమంలో పోడూరు గ్రామాధ్యక్షులు గుత్తుల వెంకటేశ్వరరావు,మాజీ మండల ఉపాధ్యక్షులు జవ్వాది నానాజి, మాజీ మండల జనరల్ సెక్రటరీ నిల్లా కోట మల్లేశ్వర రావు, మినిమించిలిపాడు అధ్యక్షులు పాతగొలు శ్రీనిబాబు, పండిత విల్లూరు అధ్యక్షులు కడలి తిరుమలరావు, వద్దిపర్రు అధ్యక్షుడు గెద్దాడ రామాంజనేయులు, పెనుమదం అధ్యక్షులు పిటక మురళి, నాయకులు తోలేటి రామారావు, నిల్లా శ్రీనివాసు, ఓసూరి కుసుమ కుమారి,గుడాల మూర్తి,గొలుగూరి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు చూసి ప్రజలలో కూటమి ప్రభుత్వంపై మరింత నమ్మకం పెరిగింది

**స్వగ్రామం ప్రజా దర్బార్ కార్యక్రమంలో**

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు**

**చిన్నమండెం ఆగస్టు 28 ప్రజాజ్యోతి** రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో పండుగను సైతం లెక్కచేయకుండా ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలనుపరిష్కరించాలని తెలిపారు. అలాగే ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు.



## పిల్లలవలస లో స్మార్ట్ రైస్ కార్డు పంపిణీ కార్యక్రమం



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డులను పొందూరు మండలం పిల్లల గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లల వలస సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు కార్డులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ పంపిణీ ఎటువంటి అవకతవకలు జరగకుండా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఎక్కడి నుండి లబ్ధిదారులు ఈ కార్డును వినియోగించి రేషన్ పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


## వినాయక నిమజ్జనాలు సురక్షిత ప్రదేశాల్లోనే చేయాలి:

**జిల్లా ఎస్పీ**



**బాపట్ల ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా, సురక్షితంగా, సాంప్రదాయబద్ధంగా జరగాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ప్రజలకు సూచించారు. ప్రస్తుతం వర్షాల కారణంగా వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున, అక్కడ నిమజ్జనాలు చేపట్టరాదని ఆయన హెచ్చరించారు. పోలీస్ శాఖ గుర్తించిన సురక్షిత ప్రదేశాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలని కోరారు. నిమజ్జన ఊరేగింపులు శాంతియుతంగా జరగాలని, డీజేలు, అసభ్యకర నృత్యాలు, ఇతర మతాలు, వర్గాలు, వ్యక్తులను కించపరిచేలా, మద్యం సేవించి పాల్గొనడం, బాణాసంచా పేల్చడం వంటి చర్యలు నిషేధితమని స్పష్టం చేశారు. వృద్ధులు, చిన్నారులను నిమజ్జనాలకు దూరంగా ఉంచాలని సూచించారు. ప్రజా శాంతికి భంగం కలిగించే ప్రవర్తన ఎట్టి పరిస్థితుల్లోనూ పోలీస్ శాఖ సహించబోదని, నియమాలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా టోల్‌ఫ్రీ నంబర్ 112కు సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు.

## పౌలు కి నివాళులు అర్పించిన నాగన్న,ప్రభాకర్.



**పోడూరు ఆగస్టు 28 ప్రజాజ్యోతి న్యూస్ :** గుమ్మ లూరు మాజీ సర్పంచ్ గొట్టుముక్కల పౌలు ఆదరణ ప్రార్ధన కూడిక లో పాల్గొని ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్ధించి ఫోటోకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన పోడూరు మండల వైస్సార్సీపీ కన్వీనర్,గుమ్మలూరు పెదపేట క్రీస్తు లూథరన్ సంఘ పిసిసి మెంబర్ పిల్లి నాగన్న, ఆచంట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ క్రిష్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు విప్పర్తి ప్రభాకర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలలో ఓనమాలు కూడా తెలియని పరిస్థితుల్లో గుమ్మలూరు గ్రామ సర్పంచిగా ఎన్నికయి కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా, పనిచేసి గుమ్ములూరు గ్రామాన్ని ఆ రోజుల్లోనే అభివృద్ధి పథంలో ముందుకు నడిపిన గొప్ప మహానుభావుడు, గొట్టుముక్కల పౌలు అని పేర్కొన్నారు. అలాంటి మహా మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరం అని తెలియజేశారు. అయితే పౌలు లాంటి ఉన్నతమైన వ్యక్తిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత రాజకీయాలలో ముందుకు కొనసాగాలని తెలిపారు. అలాగే గొట్టుముక్కల పౌలుని కోల్పోయిన ఆయన కుటుంబ సభ్యులకు రక్త సంబంధికులకు మనోధైర్యాన్ని ఆ భగవంతుడు కలగజేయాలని కోరుకుంటున్నామన్నారు.

## వరికుంట్ల గ్రామంలో వినాయకుడి నిమజ్జనానికి నీరులేక భక్తుల అగచాట్లు



**బద్వేల్ ఆగస్ట్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** కడపజిల్లా కాశినాయన మండలంలోని వరికుంట్ల గ్రామ ప్రజలు నీటి కోసం పడుతున్న కష్టాలు వర్ణనాతీతం గా వున్నాయి. వివరాల్లోకి వెళ్లితే వరికుంట్ల గ్రామ ప్రజలు మరియు పశువులకు వర్షాలు పడక పోవడంతో నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. రేపు వినాయక నిమజ్జనం చేయడం కోసం చెరువు లో కాని కుంటలో కానీ చుక్కనీరు లేవు. జే. సి. బి తో గుంత తీసి నీటిని సుమారు కిలోమీటర్ల దూరంలో నున్న వ్యవసాయ బోర్ల నుంచి నీటిని బసిరెడ్డి కుంట లో పోక్లైన్ తో గుంతలు తీసి నీరు పట్టి నిమజ్జన ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయము పై అధికారులు మరియు ప్రభుత్వం స్పందించి వరికుంట్ల గ్రామ ప్రజలకు సాగు మరియు త్రాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేయవలసినదిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సామాన్య ప్రజలను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి

**ప్రజాదర్బార్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణమే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించిన మంత్రి మండిపల్లి**

**టిడిపి నాయకులు లక్ష్మీప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు**



**రాయచోటి ఆగస్టు 28 ప్రజాజ్యోతి** గురువారం రోజు మధ్యాహ్నం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారుఇందులో భాగంగా టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు

# సాగులో సాంకేతికను వినియోగించి పెట్టుబడి ఖర్చులు తగ్గించాలి

**ఏడిఏ మురళీకృష్ణ**
**పోడూరు మండలం కవిటం, పోడూరులలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు**
**ముఖ్య అతిథులుగా హాజరైన పోడూరు సర్పంచి సువర్ణరాజు, కవిటం సొసైటీ చైర్మన్ ఊడిగ శ్రీనివాసరావు, పోడూరు సొసైటీ చైర్మన్ దొమ్మేటి పురుషోత్తం**



**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోడూరు, ఆగస్టు 28 :** లాభసాటి వ్యవసాయానికి సాంకేతికతను వినియోగించుకుని పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవాలని వ్యవసాయ శాఖ పాలకొల్లు ఏడిఏ ఆర్ మురళీకృష్ణ రైతులకు సూచించారు. కవిటం, పోడూరు గ్రామాల్లో వ్యవసాయ శాఖ, ఆత్మ సౌజన్యంతో వరి ఉత్పత్తిలో సాంతిక పరిజ్ఞానంపై రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ మురళీక్రిష్ణ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఎరువులు, పురుగు మందులు వినియోగించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటే పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. ఎరువులు వినియోగించాలన్నారు. మాతాధికి మించి ఎరువులు వాడకం సరికాదన్నారు. ఉండి కెవికె శాస్త్రవేత్త మల్లికార్జున రావు మాట్లాడుతూ మాట్లాడుతూ పురుగు మందులు విచక్షణా రహితంగా వినియోదించరాదన్నారు. ప్రస్తుతం రైతులు పైరుకు పెద్దగా పురుగులు ఆశించలేనని తొందరపడి పురుగు మందులు పిచికారి చేసి ఇబ్బందులు పెంచుకోవద్దు అని తెలియజేసారు. మండల వ్యవసాయ అధికారి విశ్వసరావు మాట్లాడుతు రైతలు అందరూ పంట నమోదు చేయించు కోవాలని, పిఎంఎఫ్ బివై ఇన్సరెన్స్ ప్రీమియం చెల్లించాలని తెలియ చేశారు . ఈ కార్యక్రమంతో సర్పంచి చెట్టిబత్తుల సువర్ణరాజు, కవిటం సోసైటీ ప్రెసిడెంట్ ఊడిగ శ్రీనివాస్, పోడూరు సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి పురుహొత్తం, జిల్లా లీగల్సేల్ నాయకులు మేడపాటి గంగాధర రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ రుద్రరాజు రమేష్ రాజు, రైతులు పాల్గొన్నారు .

# ప్రధానమంత్రి కుసుం కార్యక్రమ అమలకు చర్యలను వేగవంతం చేయాలి

**జిల్లాలో చిన్న తరహా నీటిపారుదల ట్యాంకుల నిర్వహణలో పెండింగ్ పనులను పూర్తి చేయాలి**
**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి, ఆగస్టు 28 ప్రజా జ్యోతి** ప్రధానమంత్రి కుసుం కార్యక్రమ అమలుకు చర్యలను వేగవంతం చేయాలని జిల్లాలో చిన్న తరహా నీటిపారుదల ట్యాంకులను నింపడంలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతిలోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ప్రధానమంత్రి కుసుం, చిన్న తరహా నీటిపారుదల ట్యాంకుల నిర్వహణ, భూగర్భ జలాల పెంపుదల, వికలాంగ పింఛన్లు, బాలల సంరక్షణ సంస్థల ఏర్పాట్లు, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రధానమంత్రి కుసుం కార్యక్రమంలో సోలార్ పవర్ యూనిట్లను ఏర్పాటు చేయబోయే కంపెనీలకు గుర్తించబడిన ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములను త్వరగా అందజేయాలని దీనిపై పెండింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలలో చిన్న తరహా నీటిపారుదల ట్యాంకుల నిర్వహణపై తగిన చర్యలు తీసుకోవాలని, బాలల సంరక్షణ సంస్థల ఏర్పాటు మరియు దానికి సంబంధించిన కమిటీల ఏర్పాటుపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వికలాంగ పింఛనులపై సమీక్షిస్తూ వికలాంగత్వం లేకపోయినా కొంతమంది పెన్షన్లు పొందుతున్నారని, అటువంటి అనర్హులను తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనల మేరకు సంబంధిత శాఖల వారు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# సులభతర వ్యాపారంపై భారత ప్రభుత్వం నిర్వహించే సర్వేలో సానుకూల స్పందనల వల్ల జిల్లాలో మరిన్ని పెట్టుబడులుసాధ్యం

**మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి**




**రాయచోటి, ఆగస్టు 28 ప్రజాజ్యోతి** సులభతర వ్యాపారంపై భారత ప్రభుత్వం నిర్వహించే సర్వేలో సానుకూల స్పందన వల్ల రాష్ట్రానికి మరియు అన్నమయ్య జిల్లాకు మరిన్ని పెట్టుబడులు సాధ్యమని, అన్నమయ్య జిల్లాలో వ్యాపార సౌలభ్యానికి జిల్లా యంత్రాంగం చేయూతనందిస్తుందని, మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి అధ్యక్షతన బిజినెస్ రిఫార్మ్ యాక్షన్ ప్లాన్ 2024 అవుట్ రీచ్ కార్యక్రమాన్ని జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తూ, దేశవ్యాప్తంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో అగ్రస్థానాన్ని సాధించిందని గుర్తు చేశారు. 2016 నుండి 2020 వరకు వరుసగా మొదటి స్థానంలో నిలిచిందని, 2022లో టాప్ అచీవర్ గా రాష్ట్రంగా గుర్తింపు పొందిందని తెలిపారు. సులభతర వ్యాపారం చేయడంలో మన రాష్ట్రం ముందంజలో ఉండడం వల్ల కేంద్ర ప్రభుత్వ సహకారం, నూతన పెట్టుబడులు నూతన సంస్థలు రాష్ట్రానికి వస్తాయని పేర్కొన్నారు. అలాగే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగడం, మార్కెట్ విస్తరణ జరుగుతుందన్నారు. రాష్ట్రానికి మంచి ర్యాంకింగ్ రావాలి అంటే వ్యాపారాలు చేస్తున్నవారు మంచి అభిప్రాయాలు తెలియజేయాలన్నారు. భారత ప్రభుత్వం తరపున డిపిఐఐటి నిర్వహించే సర్వేలో సంస్కరణల ద్వారా చేయూత పొంది వ్యాపారాలు చేస్తున్నవారు సానుకూలంగా స్పందించాలని కోరారు.

# భారీ వర్షాలు దృష్ట ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టామ ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంతో పాటు అననీతారం వద్ద గల వాగును, ధర్మపురి గోదావరి ప్రాంతాన్ని, రాయపట్నం బ్రిడ్జిని సందర్శించారు. ఈ సందర్భంగా నది వద్ద ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి ప్రవాహం కొనసాగుతున్న దృష్ట నీటి ప్రవాహం ఉధృతంగా ఉంటుంది కావున నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి ప్రవాహాని అంచనా వేయకుండా స్నానాలు చేయడానికి నది లోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకు రాకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిం చారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, అధికారులు, సిబ్బంది ఎల్ల ప్పుడూ అలర్ట్ గా ఉండాలని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్య పర్చాలని ఎస్పీ సూచించారుఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్.ఐ ఉదయ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# 64 మంది బాధితులకు 71.24లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**క్యాంప్ కార్యాలయంలో అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను అందించిన మంత్రి మండిపల్లి**



**రాయచోటి ఆగస్ట్ 28 ప్రజాజ్యోతి** రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన క్యాంప్ కార్యాలయంలో అనారోగ్య బాధితులు వాళ్ల యొక్క ఆసుపత్రి ఖర్చులకు గాను ఎంతో ఖర్చు చేసి నీసహాయ స్థితిలో ఉండగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు మంజూరవుగా రాయచోటి నియోజకవర్గం నుండి 62 మంది లబ్ధిదారులకు 60.24 లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేయడం జరిగింది. అలాగే ఇద్దరు బాధితులకు రూ. 11.00 లక్షలు చెక్కులు అందించడం జరిగింది

# రూ. 30.00 లక్షల రూపాయల నిధులతో మాండవ్య నది మరమ్మతు పనికి భూమి పూజ చేసిన ప్రారంభించిన మంత్రి మండిపల్లి గారు

**కూటమి ప్రభుత్వంలో రాయచోటి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా వచ్చే రోజులలో తీర్చిదిద్దుతాం**



**రాయచోటి ఆగస్టు 28 ప్రజాజ్యోతి** గురువారం రోజు ఉదయం మున్సిపాలిటీ పరిధిలో మాసాపేట నందు గల మాండవ్య నది మరమ్మతు మరియు సుందరీకరణ పనులకు గాను రూ.30 లక్షల రూపాయల నిధులతో చేపట్టే పనికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాయచోటి మున్సిపాలిటీని నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతాం ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మరియు అధికారులు, మాసాపేట, పాత రాయచోటి టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు..

# రూ. 3.50 కోట్ల రూపాయల నిధులతో మున్సిపాలిటీ పరిధిలోని 36 రకాల సిమెంటు రోడ్లు మరియు డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించిన మంత్రి మండిపల్లి గారు



**రాయచోటి ఆగస్టు 28 ప్రజాజ్యోతి** గురువారం రోజు ఉదయం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ రకాల అభివృద్ధి పనులకు వార్డ్ లలో సిమెంటు రోడ్లు మరియు డ్రైనేజీ 36 పనులకు గాను 3.50 లక్షల రూపాయల నిధులతో పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు కూడా పెద్దపీట వేస్తున్నామని రాబోయే రోజులలో రాయచోటి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసి తీరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మరియు మున్సిపాలిటీ లో ఉండే టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# అన్నదానం మహా పుణ్య కార్యక్రమం

**అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి**



**రాయచోటి ఆగస్టు 28 ప్రజాజ్యోతి** అన్నదానం మహాపుణ్యకార్యక్రమం అని కొనియాడారు అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి. రాయచోటి పట్టణం మదనపల్లె రోడ్డు మార్గంలో ఎమ్మెస్సార్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుని ఆయన దర్శించుకున్నారు. వారికి కమిటీ నిర్వాహకులు తో పాటు టిడిపి నేత మడితాటి శ్రీనివాసులు రెడ్డి సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మడితాటి శ్రీనివాసులు రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినాయక చవితి నవరాత్రులను భక్తితో నిర్వహించుకోవడం చాలా సంతోషదాయకం అన్నారు. అదే విధంగా కుల మతాలకతీతంగా, ఐకమత్యంగా సోదరభావంతో ఎటువంటి ఘటనలకు తావులేకుండా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అన్నదానం ఏర్పాటు చేసిన మడితాటి శ్రీనివాసులు రెడ్డి వారి కుటుంబ సభ్యులకు విఘ్నేశ్వరుని చల్లని దీవెనలతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సాధించాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు జంగం రెడ్డి, సురేష్ రెడ్డి, చరణ్ రెడ్డి, మహమ్మద్, సోమారపు నాగార్జునచారి, రంజిత్ రాయల్, రామలింగ రెడ్డి, నాని, ఖాదర్ వలి తదితరులు పాల్గొన్నారు

# ఖాళీ కడుపుతో టీ లేదా కాఫీ తాగితే ప్రమాదమా?



తరచుగా చాలా మంది తమ ఉదయం ఒక కప్పు వేడి టీ లేదా కాఫీతో ప్రారంభిస్తారు. ఇది రోజు అలసట నుండి ఉపశమనం పొందే మార్గంగా మారింది. కొంతమందికి ఇది ఎప్పటికీ వదిలివేయలేని అలవాటుగా మారిపోయింది. కానీ, మీరు రోజూ ఖాళీ కడుపుతో వేడి టీ లేదా కాఫీ తాగితే, ఈ అలవాటు మీకు ప్రమాదకరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఖాళీ కడుపుతో వేడి పానీయాలు తాగడం వల్ల అన్నవాహిక క్యాన్సర్ వచ్చే ప్రమాదం చాలా రెట్లు పెరుగుతుందని శాస్త్రవేత్తల పరిశోధనలో వెల్లడైంది. ఈ పరిశోధనలో, వేడి చేసిన టీ లేదా కాఫీ వంటి చాలా వేడి పానీయాలు, ప్రతిరోజూ ఎక్కువసేపు తీసుకుంటే, ఆహార పైపులోని కణాలను దెబ్బతీస్తుందని కనుగొన్నారు. పదే పదే వేడికి గురికావడం వల్ల ఈ కణాలు క్రమంగా దెబ్బతింటాయి. ఆ తరువాత క్యాన్సర్ రూపంలోకి మారవచ్చు. ఖఖ బయోబ్యాంక్ ఈ అధ్యయనంలో ఇది వెల్లడైంది. సుమారు 5 లక్షల మందిపై పరిశోధన జరిగింది. ఈ పరిశోధనకు నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అమెరికా మద్దతు కూడా లభించింది. రోజుకు 8 నుండి 10 కప్పుల వేడి పానీయాలు తాగేవారికి ఎసోఫాగియల్ స్క్వామస్ సెల్ కార్సినోమా అనే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని చెబుతున్నారు. మీరు ఎంత ఎక్కువ వేడి పానీయాలు తాగితే, ప్రమాదం కూడా అంత ఎక్కువగా ఉంటుందని పరిశోధన స్పష్టం చేసింది. దీనివల్ల ఆహార పైపులో వాపు వస్తుంది. అక్కడి కణజాలాలు విచ్ఛిన్నం కావడం ప్రారంభమవుతుంది, ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని దారితీస్తుంది. గొంతు, కడుపు మధ్య ఉన్న గొట్టంలో అన్నవాహిక క్యాన్సర్ సంభవిస్తుంది. దీని ద్వారా మన ఆహారం, పానీయాలు కడుపుకు చేరుకుంటాయి. ఈ గొట్టం చాలా సున్నితమైనది. వేడిగా ఉండే వస్తువులు నేరుగా దానిని దెబ్బతీస్తాయి. ఈ నష్టం చాలా కాలం పాటు కొనసాగితే, అక్కడి కణాలు అసాధారణంగా పెరగడం ప్రారంభిస్తాయి. అదీ క్యాన్సర్ ఏర్పడటం ప్రారంభమవుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అన్నవాహిక క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు కనిపించవు. ఈ క్యాన్సర్‌తో అతిపెద్ద సమస్య ఏమిటంటే దాని లక్షణాలు ప్రారంభంలో కనిపించవు. తరచుగా ప్రజలు దీనిని గుండెల్లో మంట, ఆమ్లత్వం లేదా దగ్గు అని భావించి విస్మరిస్తారు. సరైన గుర్తింపు జరిగే సమయానికి, ఈ వ్యాధి తీవ్రమైన రూపాన్ని సంతరించుకుంటుందని వైద్యులు చెబుతున్నారు. ఫుడ్ పైప్ క్యాన్సర్ కొన్ని ప్రధాన లక్షణాలు ఆహారాన్ని మింగడంలో ఇబ్బంది, ఛాతీలో నొప్పి లేదా ఒత్తిడి అనుభూతి, తరచుగా దగ్గు, స్వరంలో మార్పు. దీనిని నివారించడానికి సులభమైన మార్గం ఏమిటంటే, కొద్దిగా చల్లబరిచిన తర్వాత టీ లేదా కాఫీ తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.

# కొలెస్ట్రాల్‌కు చెక్‌పెట్టే దివ్యౌషధం

పని ఒత్తిడి, తప్పుడు ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వల్ల, ప్రజలు క్రమంగా వ్యాధుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి.. దీనికి ప్రధాన కారణం శరీరంలో కొలెస్ట్రాల్ పెరుగుదల.. కొలెస్ట్రాల్ అనేది శరీరంలో తక్కువ పరిమాణంలో అవసరమైన కొవ్వు రకం.. కానీ అది అవసరమైన దానికంటే ఎక్కువగా పెరిగినప్పుడు, అది గుండె నాళాలలో పేరుకుపోయి రక్త ప్రవాహంలో అడ్డంకిని కలిగిస్తుంది.. ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. అటువంటి పరిస్థితిలో, కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. మందులతో పాటు, కొన్ని సహజ వస్తువులు కూడా దీనికి సహాయపడతాయి..



అమెరికన్ నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం.. గుమ్మడికాయ గింజలు చాలా ఫైబర్‌ను కలిగి ఉంటాయి.. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ప్రేగులలో కొలెస్ట్రాల్ శోషణను తగ్గిస్తుంది. దీనితో పాటు, గుమ్మడికాయ గింజలలో ఉండే కొవ్వులు, అంటే ఒమేగా-3, ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు, మీ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి పనిచేస్తాయి. అలాగే, అవి ఫైటోస్టెరాల్స్ అని పిలువబడే సహజ మూలకాలను కలిగి ఉంటాయి. ఇవి శరీరంలో కొలెస్ట్రాల్ శోషణను నిరోధిస్తాయి. దీని ప్రయోజనం ఏమిటంటే రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయి స్వయంచాలకంగా తగ్గడం ప్రారంభమవుతుంది.. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుమ్మడికాయ గింజలు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో మాత్రమే కాకుండా, మొత్తం గుండె ఆరోగ్యానికి కూడా ప్రయోజనకరంగా ఉంటాయి. వాటిలో మెగ్నీషియం అనే మూలకం ఉంటుంది, ఇది రక్త నాళాలను సడలించి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే, గుమ్మడికాయ గింజలు యాంటీఆక్సిడెంట్‌లను కలిగి ఉంటాయి. ఇవి శరీరంలో మంటను తగ్గిస్తాయి.. ఇంకా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. దీనితో పాటు, ఈ విత్తనాలు మానసిక ఆరోగ్యానికి కూడా మంచివిగా భావిస్తారు. గుమ్మడికాయ గింజల్లో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలోకి వెళ్లి సెరోటోనిన్ అనే రసాయనంగా మారుతుంది. సెరోటోనిన్ మంచి నిద్రను పొందడంలో సహాయపడుతుంది. ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. గుమ్మడికాయ గింజల్లో జింక్ కూడా ఉంటుంది. ఇది మన రోగనిరోధక శక్తిని అంటే రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. ఇది శరీరాన్ని వ్యాధులతో పోరాడటానికి వీలు కల్పిస్తుంది. ఈ విత్తనాలు పురుషులకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటాయి. ఎందుకంటే వాటిలో ఉండే జింక్.. ఇతర పోషకాలు ప్రోస్టేట్ గ్రంథిని జాగ్రత్తగా చూసుకుంటాయి. ఇది ప్రోస్టేట్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుమ్మడికాయ గింజల్లో విటమిన్ %జు%, కెరోటినాయిడ్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి శరీర కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. ఇది మన శరీరం వృద్ధాప్య ప్రక్రియను కూడా నెమ్మదిస్తుంది.గుమ్మడికాయ గింజలను తినడానికి మార్గం కూడా చాలా సులభం. మీరు వాటిని తేలికగా కాల్చి అల్పాహారంలో నేరుగా తినవచ్చు.. లేదా సలాడ్, పెరుగు, స్మూతీ మొదలైన వాటిలో చేర్చుకోవచ్చు.. అయితే.. గుమ్మడికాయ గింజలను పరిమిత పరిమాణంలో తినాలని గుర్తుంచుకోండి.. ఎందుకంటే ఎక్కువగా తినడం హానికరం. రోజుకు 20 నుండి 30 గ్రాములు అంటే గుప్పెడు గుమ్మడికాయ గింజలు తినడం శరీరానికి సరిపోతుంది. మీ దినచర్యలో క్రమం తప్పకుండా వీటిని చేర్చుకుంటే, క్రమంగా మీ కొలెస్ట్రాల్ సమతుల్యమవుతుంది.. ఇంకా మీ గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఈ విధంగా, గుమ్మడికాయ గింజలు చౌకైన.. సహజ నివారణ.. ఇది మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కొలెస్ట్రాల్‌ను నియంత్రించడమే కాకుండా మీ మొత్తం శరీరాన్ని లోపలి నుండి బలోపేతం చేస్తుంది. కాబట్టి, ఈరోజే మీ ఆహారంలో గుమ్మడికాయ గింజలను చేర్చుకోండి.. ఆరోగ్యకరమైన జీవితం వైపు అడుగు వేయండి.

# జామ ఆకులు తింటే..



జామ పండు ఎంత రుచికరంగా ఉంటుందో.. దాని ఆకులు కూడా అంతే ఆరోగ్యకరమని నిపుణులు చెబుతున్నారు. జామ ఆకుల్లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషియం, లైకోపీన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాల కారణంగా జామ ఆకు రసం ప్రతిరోజూ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. అజీర్ణంతో బాధపడేవారికి జామ ఆకు రసం ఒక దివ్యౌషధంలా పనిచేస్తుంది. ఇందులో ఉండే ఫైబర్, యాంటీ-బ్యాక్టీరియల్ లక్షణాలు జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. మలబద్ధకం సమస్య ఉన్నవారు జామ ఆకు జ్యూస్ తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. అలాగే జ్వరం వచ్చినప్పుడు జామ ఆకు రసాన్ని ఒక చెంచా మరిగించి తాగితే జ్వరం త్వరగా తగ్గుతుంది. జామ ఆకు రసం తీసుకోవడం వల్ల మన శరీరంలో రోగనిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుంది. ఇందులో అధికంగా ఉండే విటమిన్ సి శరీరం బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది. ఇది ఆరోగ్య సమస్యలను నివారించి, శరీరాన్ని మరింత పటిష్టం చేస్తుంది. చర్మం, జుట్టు సమస్యలతో బాధపడేవారికి కూడా జామ ఆకు రసం మంచి పరిష్కారం. దీనిలో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు చర్మానికి సహజమైన కాంతిని ఇవ్వడమే కాకుండా జుట్టు పెరుగుదలను కూడా ప్రోత్సహిస్తాయి. జామ ఆకు రసం తాగడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా డయాబెటిస్ ఉన్నవారికి కూడా ఇది ఎంతో ఉపయోగపడుతుంది. జామ ఆకులలో ఉండే పాలీఫెనాల్స్ రక్తంలో కార్బోహైడ్రేట్ల శోషణను నియంత్రించి, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి. ఈ ఆరోగ్య ప్రయోజనాలను పొందాలంటే జామ ఆకులను శుభ్రం చేసి, నీటిలో వేసి మరిగించి ఆ రసాన్ని తాగవచ్చు. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నవారు వైద్య నిపుణులను సంప్రదించి సలహా తీసుకోవడం మంచిది.

# పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగుతున్నారా?



సీజన్స్ బట్టి రకరకాల పండ్లు మార్కెట్లో లభిస్తాయి. విటమిన్లు, కాల్షియం, ఐరన్, పొటాషియం వంటి అనేక పోషకాలను పండ్లు మన శరీరానికి అందిస్తాయి. అయితే, పండ్లు తిన్న తర్వాత చాలా మంది చేసే ఒక సాధారణ పొరపాటు పండ్లను తిన్న వెంటనే నీరు తాగడం. ఇది ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. జీర్ణ సమస్యలు: పండ్లు తిన్న వెంటనే నీరు తాగడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల అజీర్ణం, ఆమ్లత్వం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. దీన్ని వల్ల శరీరం పండ్ల నుండి పోషకాలను సరిగ్గా గ్రహించకపోవడంతో పూర్తి ప్రయోజనాలు అందవు. ముఖ్యంగా పుల్లని పండ్ల విషయంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. పండ్లు తిన్న తర్వాత నీరు తాగడం వల్ల శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. దీనివల్ల శరీర జూ౧ స్థాయిలు తగ్గుతాయి. కొన్ని పండ్లలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అటువంటి పండ్లను తిన్న తర్వాత నీరు తాగితే, నీటి శాతం మరింత పెరిగి కొందరిలో వాంతులు అయ్యే అవకాశం కూడా ఉంటుంది. రక్తంలో చక్కెర పెరగడం : పండ్లు తిన్న వెంటనే నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మందగించి శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. ఇది మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి ప్రమాదకరం. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు పండ్లు తిన్న వెంటనే నీరు తాగకూడదు. జలుబు, దగ్గు సమస్యలు: పండ్లను తిన్న వెంటనే నీళు తాగితే శరీరంలో కఫం పెరుగుతుంది. దీనివల్ల దగ్గు, జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలు వస్తాయి. ఈ విషయాన్ని మన పెద్దలు కూడా తరచుగా చెబుతూ ఉంటారు. కాబట్టి, పండ్లను భోజనానికి అరగంట ముందు లేదా అరగంట తర్వాత తినడం ఉత్తమం, అంతేకాకుండా పండ్లు తిన్న వెంటనే నీరు తాగడం మానుకోవాలి.

# కొబ్బరి బోండం నీళ్లు వీరికి విషంతో సమానం

కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అంతేకాకుండా ఈ నీళ్లలో శరీరానికి మేలు చేసే అనేక ముఖ్యమైన పోషకాలు కూడా ఉన్నాయి. అయితే కొంతమందికి కొబ్బరి నీళ్లు తాగడం చాలా ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్న వారు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి ఉంటుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొబ్బరి నీళ్లలో పెద్ద మొత్తంలో పొటాషియం ఉంటుంది. కాబట్టి ఎవరికైనా కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉంటే.. ఇలాంటి వారు కొబ్బరి నీళ్లు తాగడం మానేయాలి. ఇది హైపర్ కలేమియాకు కారణమవుతుంది. అందుకే కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగకుండా ఉండాలి.కొబ్బరి నీళ్లు రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. అయితే తక్కువ రక్తపోటు సమస్య ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగకూడదు. కొబ్బరి నీళ్లు తాగితే బలహీనత, తలతిరుగుతున్నట్లు అనిపించే అవకాశం ఉంది. శస్త్రచికిత్స సమయంలో శరీర రక్తపోటును సమతుల్యంగా ఉంచడం ముఖ్యం. అందుకే శస్త్రచికిత్సకు ముందు, ఆ తరువాత కొబ్బరి నీళ్లు తాగే ముందు ఒకటికి పదిసార్లు ఆలోచించడం అవసరం. కాబట్టి ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు కొబ్బరి నీళ్లు తాగడం మంచిది.



## బిజినెస్

### వెండి కూడా బంగారం లెక్కనే.. అమల్లోకి రానున్న కొత్త రూల్స్..




కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వెండి ఆభరణాలకు కూడా బంగారం మాదిరిగానే హాల్‌మార్కింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టనుంది. ఈ ప్రక్రియ సెప్టెంబర్ 1 నుండి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశ్యం కస్టమర్లు కొనుగోలు చేసే వెండికి స్వచ్ఛత హామీ ఇవ్వడం. ప్రస్తుతానికి ఈ హాల్‌మార్కింగ్ స్వచ్ఛందంగా ఉంటుంది. అంటే వినియోగదారులు కోరుకుంటే హాల్‌మార్క్ చేసిన వెండిని కొనుగోలు చేయవచ్చు లేదా హాల్‌మార్క్ లేని వెండిని కూడా కొనవచ్చు. అయితే భవిష్యత్తులో ఇది తప్పనిసరి అయ్యే అవకాశాలు లేకపోలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బంగారం విషయంలో హాల్‌మార్కింగ్ తప్పనిసరి అయినట్లే, వెండికి కూడా ఇదే విధానం అమలులోకి రావచ్చని భావిస్తున్నారు. హాల్‌మార్కింగ్ వల్ల వెండి ఆభరణాల ధరలు పెరుగుతాయా అనే సందేహం చాలా మందిలో ఉంది. అయితే దీని వల్ల ధరలపై ప్రత్యక్ష ప్రభావం ఉండదని నిపుణులు చెబుతున్నారు. కానీ వినియోగదారుల్లో నాణ్యత పట్ల విశ్వాసం పెరిగి, హాల్‌మార్క్ చేసిన వెండికి డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. హాల్‌మార్క్ అనేది వినియోగదారుడు కొనుగోలు చేస్తున్న వెండి ఎంత స్వచ్ఛమైనదో తెలియజేసే ఒక ప్రామాణికత ముద్ర. ఇది కొనుగోలులో మోసం జరిగే అవకాశాలను తగ్గించి, వినియోగదారులు తమ డబ్బుకు పూర్తి విలువ పొందేలా చేస్తుంది.

### 2038 నాటికి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్!



2038 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ 34.2 ట్రిలియన్ డాలర్ల +ఙూతో? ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించవచ్చని, 2030 నాటికి కొనుగోలు శక్తి సమానత్వం పరంగా 20.7 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. 2030 తర్వాత, భారత్ అమెరికా 2028-2030లో వరుసగా 6.5 శాతం, 2.1 శాతం సగటు వృద్ధి రేటును కొనసాగిస్తే ×వీఖీ అంచనాల ప్రకారం 2038 నాటికి భారతదేశం ్రఞా పరంగా అమెరికా ఆర్థిక వ్యవస్థను అధిగమించవచ్చు. ఈ నెల ప్రారంభంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యాతో పాటు భారతదేశాన్ని 'డెడ్ ఎకానమీ' అని అభివర్ణించారు. కానీ, వాస్తవ లెక్కలు చూస్తే 2028 నాటికి మార్కెట్ మారకం రేటు పరంగా భారత్ జర్మనీని అధిగమించి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని కూడా అంచనా. తగిన ప్రతిఘటనలతో ఎంపిక చేసిన భారతీయ దిగుమతులపై అమెరికా విధించే అధిక సుంకాల ప్రతికూల ప్రభావాన్ని భారతదేశం వాస్తవ %+ఙూ% వృద్ధికి దాదాపు 10 బేసిస్ పాయింట్లకు పరిమితం చేయగలదు. ప్రపంచంలోని ఐదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో భారత్ అత్యంత డైనమిక్‌గా ఎదుగుతోందని, అధిక పొదుపు, పెట్టుబడి రేట్లు, అనుకూలమైన జనాభా, స్థిరమైన ఆర్థిక స్థితి వంటి బలమైన ఆర్థిక పునాదులతో భారత్ ఎదుగుతోందని %జ్% ఎకానమీ వాచ్ ఆగస్టు 2025 సంచిక తెలిపింది. సుంకాల ఒత్తిళ్లు, వాణిజ్యం మందగించడం వంటి ప్రపంచ అనిశ్చితులు ఉన్నప్పటికీ, భారత్ స్థితిస్థాపకత దేశీయ డిమాండ్‌పై ఆధారపడటం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలలో సామర్థ్యాలను పెంచడం నుండి ఉద్భవించిందని అది తెలిపింది.

# డిమార్ట్ - రిలయన్స్ రిటైల్.. చౌకైన షాపింగ్ కోసం ఏది బెస్ట్?




డీమార్ట్ ఈ పేరు వినగానే ముందుగా గుర్తుకు వచ్చేది తక్కువ ధరలకే లభించడం. సామాన్యుల నుంచి ఉన్నత వర్గాల వరకు ఎంత దూరమైన వెళ్లి డీమార్ట్‌లోనే షాపింగ్ చేస్తుంటారు. ప్రతి రోజు అన్ని రకాల వస్తువులపై ఆఫర్లు అందిస్తుంటారు. ఇతర సూపర్ మార్కెట్లో కంటే డీమార్ట్‌లో తక్కువ ధరలకే నిత్యవసర సరుకులతో పాటు ఇతర అన్ని సరుకులు లభిస్తాయి. అలాగే ఏ వస్తువు అయినా చేతికి అందేలా సులభంగా లభిస్తాయి. మార్ట్‌లో మొత్తం తిరుగుతూ కావాల్సిన సరుకులన్ని తీసుకోవచ్చు. ఇక రోజువారీ అవసరాలకు సంబంధించిన వస్తువులపై ఎక్కువ ఆఫర్లు అందిస్తుంటారు. అలాగే ప్యాకింగ్ కూడా సింపుల్‌గా ఉంటుంది. కానీ ధర వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది. ఎక్కువగా మధ్యతరగతి కుటుంబాలు డీమార్ట్‌కు వెళ్తుంటారు. డీమార్ట్‌లో అన్ని వస్తువులు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయి. ఇక రిలయన్స్ రిటైల్ షాపులు దేశంలో చాలా ప్రాంతాల్లో ఉన్నాయి. ఇవి కేవలం కిరాణా సరుకులు మాత్రమే కాకుండా ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్, లైఫ్‌స్టైల్ ప్రొడక్ట్స్ వరకు లభిస్తాయి. ఇక్కడ ఎక్కువగా బై వన్ గెట్ వన్ 1 ఫ్రీ లేదా భారీ ఫెస్టివల్ ఆఫర్లు ఉంటాయి. ఒకే చోట అన్ని రకాల వస్తువులు లభిస్తాయి. పెద్ద షాపింగ్ మాల్స్‌లో లగ్జరీ షాపింగ్ అనుభవం ఉంటుంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండింటిలో సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. అయితే, రిలయన్స్ రిటైల్‌లో వస్తువుల ధరలు కొన్నిసార్లు మార్కెట్ ధరలతో సమానంగా లేదా కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. కానీ కానీ బల్క్ ఆఫర్లు లేదా ఫెస్టివల్ సేల్ సమయంలో మాత్రం కాస్త ఎక్కువ లాభం పొందే అవకాశం ఉంటుంది. ఇక్కడ రోజు వారీ అవసరాలకు ఉపయోగించే బియ్యం, ఆయిల్, పప్పులు వంటివి డీమార్ట్ కంటే కొంత తక్కువ ధరల్లోనే లభిస్తుంటాయి. ఇక రోజువారీ షాపింగ్ చేయాలనుకునే వారికి డీమార్ట్ బెస్ట్ అని చెప్పవచ్చు. ఇక ఫ్యాషన్ అండ్ లైఫ్‌స్టైల్ సంబంధించిన వస్తువులు కావాలంటే రిలయన్స్ రిటైల్‌లో ఎక్కువ ఆఫర్లు ఉంటాయి. ఫెస్టివల్ సీజన్ ఆఫర్ల విషయానికి వస్తే రిలయన్స్ రిటైల్‌లో భారీ డిస్కౌంట్లు వస్తాయి. తక్కువ ధరలో రోజువారీ అవసరాల కోసం వస్తువులను కొనుగోలు చేయాలంటే డీమార్ట్ మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్ లేదా పెద్ద ఆఫర్లు కావాలనుకునే వారికి రిలయన్స్ రిటైల్ సరైన ఎంపిక చెప్పుకోవచ్చు. అందుకే ఈ రెండింటిలోను ఆఫర్లు ఉంటాయి. కానీ మీ అవసరాలను బట్టి స్టోర్‌ను ఎంచుకోవడం మంచిది. ఒకవేళ మీకు రోజు వారీగా అవసరం అయ్యే వస్తువుల కోసం రెగ్యులర్ షాపింగ్ చేస్తుంటే డీమార్ట్ మొదటి ఆప్షన్. కానీ పండుగ సీజన్‌లో ఫ్యామిలీ షాపింగ్ చేయాలనుకుంటే రిలయన్స్ రిటైల్‌లో ఆఫర్లు ఎక్కువగా లభిస్తాయని చెప్పవచ్చు.

# వరద బాధితులకు జియో, ఎయిర్‌టెల్ సాయం..!

భారీ వర్షాలు, వరదలు అనేక కుటుంబాలను ప్రభావితం చేశాయి. వరద ప్రాంతంలో చిక్కుకున్న వారు కనెక్టివిటీ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ విషయంలో ప్రముఖ టెలికామ్ సంస్థలైన జియో, ఎయిర్‌టెల్ ఈ ప్రాంతంలో చిక్కుకున్న వారికి సహాయం చేయడానికి ముందుకు వచ్చాయి. దేశంలోని వర్షం, వరద ప్రభావిత ప్రాంతాలలోని అన్ని ప్రీపెయిడ్ వినియోగదారులకు జియో 3 రోజుల చెల్లుబాటు పొడిగింపును ప్రకటించింది. దీనితో పాటు వినియోగదారులు రోజుకు 2+దీ హై-స్పీడ్ డేటా, మూడు రోజుల పాటు అపరిమిత వాయిస్ కాల్‌లను పొందుతారు. జియోహోమ్ వినియోగదారులకు, అంతరాయం లేని సేవలను నిర్ధారించడానికి వారికి అదనంగా 3 రోజుల పొడిగింపు అందించబడుతుంది. ఇంతలో జియో పోస్ట్‌పెయిడ్ ఉపయోగిస్తున్న వారికి బిల్లు చెల్లింపులకు 3 రోజుల గ్రేస్ పీరియడ్ లభిస్తుంది, దీని వలన వారు ఎటువంటి సేవా అంతరాయం లేకుండా కాల్ చేయడం, డేటాను ఉపయోగించడం కొనసాగించవచ్చు. ఎయిర్‌టెల్ రోజుకు ఉచిత కాలింగ్, 1+దీ డేటాను అందిస్తుంది. భారతీ ఎయిర్‌టెల్ కూడా ఇలాంటి ఉపశమన ప్రయోజనాలతో ముందుకు వచ్చింది. వరద ప్రభావిత రాష్ట్రాల్లోని ఎయిర్‌టెల్ ప్రీపెయిడ్ కస్టమర్లకు అపరిమిత కాలింగ్, రోజుకు 1+దీ హై-స్పీడ్ డేటాతో 3 రోజుల చెల్లుబాటు పొడిగింపు లభిస్తుంది. ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్, బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులు కూడా 3 రోజుల గ్రేస్ పీరియడ్‌ను పొందుతున్నారు, కాబట్టి వారు క్లిష్ట సమయాల్లో అంతరాయం లేని కనెక్టివిటీని ఆస్వాదించవచ్చు.




కమ్యూనికేషన్ మద్దతును మరింత బలోపేతం చేయడానికి సెప్టెంబర్ 2 వరకు జమ్మూ కాశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్‌లలో ఇంట్రా-సర్కిల్ రోమింగ్‌ను ప్రారంభించాలని ప్రభుత్వం అన్ని టెలికాం ఆపరేటర్లను ఆదేశించింది. దీని అర్థం వినియోగదారులు తమ సొంత ఆపరేటర్ నెట్‌వర్క్ పనిచేయకపోతే అందుబాటులో ఉన్న ఏదైనా టెలికాం నెట్‌వర్క్‌ను స్వయంచాలకంగా లాచ్ చేయగలరు. తీవ్రమైన వరదలు, వర్షాలు, కొండచరియలు విరిగిపడే సమయంలో కూడా అత్యవసర కాల్‌లు, అవసరమైన కమ్యూనికేషన్ సాధ్యమయ్యేలా చూసుకోవడానికి ఈ చర్య తీసుకుంది ప్రభుత్వం.

# రెండో సీడ్‌పై సంచలన విజయం.. క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లిన సింధు

## స్పోర్ట్స్

పారిస్ వేదికగా జరుగుతున్న బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ మహిళల సింగిల్స్‌లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు అదరగొడుతోంది. తొలి రెండు రౌండ్లలో పోరాడి గెలుపొందిన తెలుగు తేజం ఈసారి రెండోసీడ్‌ను అలవోకగా చిత్తు చేసింది. గురువారం జరిగిన 16వ రౌండ్‌లో చైనాకు చెందిన వాంగ్ జీ యూని మట్టికరిపించి క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టిందీ ఒలింపిక్ విజేత. మాజీ ఛాంపియన్ అయిన సింధు బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో జోరు చూపిస్తోంది. తొలి రౌండ్‌లో బల్గేరియాకు చెందిన కలోయనా నల్బంతోవాను ఓడించిన సింధు పదహారో రౌండ్‌లో మలేషియా షట్లర్ కరుపథెవన్‌ను ఇంటికి పంపింది. కీలకమైన ప్రీ క్వార్టర్స్‌లోనూ చెలరేగిన భారత స్టార్ రెండో సీడ్ వాంగ్ జీకి షాకిచ్చింది. హోరాహోరీగా సాగిన తొలి సెట్‌ను 21-19తో కైవసం చేసుకున్న సింధు.. రెండో సెట్‌లోనూ ప్రత్యర్థికి అవకాశం ఇవ్వలేదు. వాంగ్ పుంజుకుని స్కోర్లు సమం చేసినా తనదైన పవర్ గేమ్‌తో సింధు 21-15తో సెట్ గెలుచుకుంది. ఈ విజయంతో టైటిల్ వేటకు రెండడుగుల దూరంలో నిలిచిందీ బ్యాడ్మింటన్ స్టార్.



# వంద టెస్టులు ఆడినా పట్టించుకోరా.. దిగ్గజ ఆటగాళ్లకు ఘనంగా వీడ్కోలు పలకలేరా..?

భారత క్రికెట్‌కు విశేష సేవలందించిన క్రికెటర్లు ఒక్కరొక్కరుగా వీడ్కోలు పలుతుకున్నారు. రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ రెండు ఫార్మాట్ల నుంచి తప్పుకోగా.. ఛతేశ్వర్ పుజారా మొత్తంగా మూడింటికీ రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ నేపథ్యంలో.. అత్యంత సీనియర్ ఆటగాళ్లు అయిన వీళ్లకు ఘనమైన వీడ్కోలు లభించకపోవడంపై మాజీలు మండిపడుతున్నారు. దేశం తరఫున వందకు పైగా టెస్టులు ఆడిన కోహ్లీ, పూజారాలకు అద్భుతంగా సెండ్ ఆఫ్ ఇవ్వాల్సింది అని అభిప్రాయపడ్డాడు మాజీ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ వెటరన్ క్రికెటర్ల విషయంలో ఏమీ పట్టనట్టుగా ఉంటున్న బీసీసీఐ తీరుని ఆయన తీవ్రంగా విమర్శించాడు. ఇంగ్లండ్ పర్యటనకు ముందే రోహిత్ టెస్టులకు టాటా చెప్పేయగా.. ఐదు రోజులకే కోహ్లీ కూడా సుదీర్ఘ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు. సుదీర్ఘ కాలం ఆడి.. కెప్టెన్‌గా జట్టుకు చిరస్మరణీయ విజయాలు అందించిన ఇరువురికి ఘనంగా, గౌరవపూర్వకంగా వీడ్కోలు పలకాల్సిందని పలువురు బీసీసీఐకి సూచించారు. తాజాగా నయావాల్ పుజారా కూడా రెండేళ్లుగా టెస్టు ఛాన్స్ కోసం నిరీక్షించి అల్విదా చెప్పాడు. దాంతో.. ఈ ముగ్గురికి గొప్పగా వీడ్కోలు పలకాల్సిన బీసీసీఐ మిన్నకుండిపోవడం సరికాదని యూట్యూబ్ ఛానెల్ వేదికగా శ్రీకాంత్ మండిపడ్డాడు.



**పుజారా, రోహిత్, కోహ్లీ**

'దేశం తరఫున 100 టెస్టులు ఆడడం అంటే మామూలు విషయం కాదు. నూరు మ్యాచులు ఆడినవాళ్లంతా గొప్ప ఆటగాళ్లే. అలాంటి వాళ్లకు గౌరవపూర్వకంగా ఘనమైన వీడ్కోలు పలకాలి. అయితే.. రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ సమయంలో బీసీసీఐకి ముందస్తు సమాచారం లేదనే మాటతో ఏకీభవిస్తాను. కానీ.. అధికారులు వాళ్లతో మాట్లాడాల్సింది. కానీ అలా చేయలేదు. కోహ్లీ మరో రెండేళ్లు టెస్టులు ఆడాల్సింది. 'ఇంగ్లండ్ పర్యటనలో సిరీస్ డ్రా చేసుకున్నాం' కాబట్టి కోహ్లీ లేకున్నా పర్లేదని కొందరు అంటున్నారు. ఇప్పుడు పుజారా సైతం పునరాగమనం ఆశలు సన్నగిల్లడంతో నిరాశతో వీడ్కోలు ప్రకటన చేశాడు. ఇంగ్లండ్ పర్యటనలో తనకు చోటు లభిస్తుందని ఆశించిన అతడికి సెలెక్టర్లు షాకిచ్చారు. రిటైర్మెంట్ ఆలోచనతో ఉన్న అతడితో మాట్లాడి ఒక టెస్టు అయినా ఆడించి ఉంటే బాగుండు. కానీ, సెలెక్టర్లు, బీసీసీఐ పెద్దలు పూజారాను అడిగిన పాపాన పోలేదు' అని శ్రీకాంతో నిప్పులు చెరిగాడు.

**చరిత్రాత్మక విజయాల్లో..**

సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత్‌కు ఆడిన గొప్ప ఆటగాళ్లలో కోహ్లీ, పుజారా, రోహిత్ కచ్చితంగా ఉంటారు. టాపార్డర్‌లో విలువైన భాగస్వామ్యాలతో జట్టును ఆదుకున్న ఈ ముగ్గురు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ పర్యటనల్లో చరిత్రాత్మక విజయాల్లో భాగమయ్యారు. టెస్టుల్లో టీమిండియాను నంబర్ 1గా నిలిపిన కోహ్లీ 123 మ్యాచ్‌లు ఆడగా.. హిట్‌మ్యాన్ 67, నయావాల్ 103 మ్యాచ్‌ల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించారు.

## అశ్విన్ కీలక నిర్ణయం




భారత వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ నిన్న (ఆగస్ట్ 27) ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదివరకే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అతడు.. భారత క్రికెట్‌తో తన బంధాన్ని పూర్తిగా తెంచుకున్నాడు. ఐపీఎల్ రిటైర్మెంట్ తర్వాత అశ్విన్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఇంగ్లండ్ వేదికగా జరిగే హండ్రెడ్ లీగ్‌లో ఆడేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాడని సమాచారం. అలాగే ఆస్ట్రేలియా, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా దేశాల్లో జరిగే టీ20 లీగ్‌ల్లో కూడా పాల్గొనాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు పలు ఫ్రాంచైజీలతో సంప్రదింపులు జరుగుతున్నాయట. బీసీసీఐ నియమాల ప్రకారం.. భారత ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌కు కూడా రిటైర్మెంట్ ప్రకటిస్తేనే విదేశీ లీగ్‌ల్లో ఆడే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం? అశ్విన్‌కు భారత క్రికెట్‌తో కాని, ఐపీఎల్‌తో కాని సంబంధాలు లేవు. కాబట్టి యాష్‌కు విదేశీ లీగ్‌ల్లో ఆడేందుకు లైన్ క్లియర్ అయ్యింది. విదేశీ లీగ్‌ల్లో పాల్గొనాలనుకునే విషయాన్ని అశ్విన్ తన ఐపీఎల్ రిటైర్మెంట్ సందేశంలో పరోక్షంగా ప్రస్తావించాడు. 37 ఏళ్ల ఆశ్విన్ 2009లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఐపీఎల్ అరంగేట్రం చేసి, 2025లో అదే ఫ్రాంచైజీ తరఫున తన చివరి మ్యాచ్ ఆడాడు. ఐపీఎల్ కెరీర్‌లో మొత్తం 221 మ్యాచ్‌లు ఆడి 187 వికెట్లు తీశాడు. సీఎస్‌కేతో రెండు టైటిళ్లు సాధించాడు. పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్ వంటి జట్లకు సేవలందించారు. కొన్ని మ్యాచ్‌ల్లో పంజాబ్‌కు కెప్టెన్‌గానూ వ్యవహరించాడు. 16 సంవత్సరాల పాటు ఐపీఎల్‌లో తన మాయాజాలాన్ని ప్రదర్శించిన అశ్విన్.. త్వరలో విదేశీ లీగ్‌ల్లో కూడా సత్తా చాటేందుకు రెడీ అయ్యాడు.

# బిగ్‌బాస్ 9 షురూ..
# ఈసారి రెండు ఇళ్లు, బిగ్‌బాసే మారుతున్నాడు!




బుల్లితెర ప్రేక్షకుల ఎదురుచూపులకు శుభం కార్డు పడనుంది. తెలుగు బిగ్‌బాస్ 9 షోకి రంగం సిద్ధమైంది. వచ్చేవారమే బిగ్‌బాస్ ప్రారంభం కానుంది. ఈ మేరకు తాజాగా ప్రోమో రిలీజైంది. సెప్టెంబర్ 7న బిగ్‌బాస్ 9 ప్రారంభం కాబోతుందని ప్రకటించింది. ఈసారి కూడా కింగ్ నాగార్జునే ఈ రియాలిటీ షోకి వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నాడు. 9వ సీజన్ కావడంతో ప్రోమోలో నవగ్రహాలను చూపించారు. అలాగే ఈసారి రెండు హౌస్‌లు ఉంటాయన్నారు. ఒకటి సెలబ్రిటీల కోసం.. మరొకటి కామన్ మ్యాన్ కోసం అని తెలుస్తోంది. అలాగే బిగ్‌బాస్‌నే మారుస్తున్నట్లు చెప్పాడు నాగ్. అంటే బిగ్‌బాస్ వాయిస్ మారొచ్చని తెలుస్తోంది.

**అగ్నిపరీక్ష**

ఇప్పటికే కామన్ మ్యాన్ కోసం సెలక్షన్ జరుగుతోంది. హాట్‌స్టార్‌లో అగ్నిపరీక్ష అనే షో నిర్వహిస్తున్నారు. ఇందులో దాదాపు 15 మంది సెలక్టయ్యారు. వారికి రకరకాల గేమ్స్ పెడుతున్నారు. నచ్చినవారికి ఓట్లేసుకోమని ఆప్షన్ కూడా ఇచ్చారు. ఓట్లు ఎక్కువ వచ్చిన ఒకరిద్దరు కంటెస్టెంట్లను హౌస్‌లోకి పంపించవచ్చని తెలుస్తోంది. అలాగే అగ్నిపరీక్ష షో జడ్జిలైన బిందు మాధవి, నవదీప్, అభిజిత్.. ఇద్దరు, ముగ్గురు కంటెస్టెంట్లను సెలక్ట్ చేసి డైరెక్ట్‌గా పంపించవచ్చని భోగట్టా! మరి హౌస్‌లోకి ఎవరెవరు వెళ్తారో తెలియాలంటే వచ్చేవారం దాకా ఆగాల్సిందే!

# బాలకృష్ణ అఖండ 2 వాయిదా..
# ఓజీతో పోటీ ఉండకూడదనేనా?



టాలీవుడ్ సినీ జనాలతోపాటు వరల్డ్‌వైడ్‌గా తెలుగు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి అఖండ 2 బాలకృష్ణ బోయపాటి శీను క్రేజీ కాంబోలో విడుదలై బాక్సాఫీస్‌ను షేక్ చేసిన అఖండకు సీక్వెల్‌గా వస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని 2025 సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే రోజులు లెక్కపెట్టుకుంటున్న అభిమానులకు నిరాశ కలిగించే వార్త ఒకటి షేర్ చేశారు మేకర్స్. అఖండ 2 అనుకున్న సమయానికి రావడం లేదు. అవును మీరు చదివింది.. విన్నది నిజమే. పవన్ కల్యాణ్ నటిస్తోన్న ఓజీ సెప్టెంబర్ 25న విడుదలవుతుందని తెలిసిందే. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్‌తో పోటీ ఉండొద్దనే బోయపాటి టీం ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉంటుందని నెట్టింట చర్చ నడుస్తుండగా.. దీనిపై అధికారికంగా మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. మూవీ ప్రకటించినప్పటి నుంచి ఇండియన్ సినీ ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుగా నిలుస్తోంది అఖండ 2. విడుదలైన అన్ని భాషల్లో టీజర్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. టీజర్ సినిమాను మరో లెవల్‌కు తీసుకెళ్లింది. ఈ నేపథ్యంలో ప్రేక్షకుల అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ఉండేందుకు బెస్ట్ అవుట్ పుట్ ఇవ్వడం కోసం మరింత సమయం కావాల్సి ఉంది. రీరికార్డింగ్, వీఎఫ్ఎక్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనుల కోసం టీం నిరంతరం అవిశ్రాంతంగా శ్రమిస్తోంది. ఫస్ట్ పార్టును మించిన సక్సెస్ అందుకునేలా సినిమాను రెడీ చేసేందుకు విడుదల తేదీని మారుస్తున్నాం. కొత్త తేదీని త్వరలోనే ప్రకటిస్తామని తెలియజేశారు. ప్రేక్షకుల ఎదురుచూపులకు సరిపడే వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నామని సుదీర్ఘ సందేశాన్ని మూవీ లవర్స్, అభిమానులతో షేర్ చేసుకున్నారు మేకర్స్. అఖండ 2 రావాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# గొడవ చేయాలనుకోవట్లేదు.. కానీ, అందుకే తెలుగు సినిమాలు చేయట్లేదు



ఆనంద్ మూవీతో హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయమైంది కమలినీ ముఖర్జీ. స్టైల్, గోదావరి, గమ్యం, గోపి గోపిక గోదావరి.. ఇలా పలు సినిమాల్లో కథానాయికగా నటించింది. చివరగా తెలుగులో గోవిందుడు అందరివాడేలే సినిమాలో కనిపించింది. ఆ తర్వాత రెండు పరభాషా చిత్రాలు చేసిన ఆమె 2016 నుంచి ఇండస్ట్రీకి పూర్తిగా దూరమైంది. తాజాగా తను ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తెలుగులో నేను అన్ని రకాల ఎమోషన్స్ ఉండే అమ్మాయిగా నటించాను. చాలా సినిమాల్లో నేను అమ్మానాన్న లేని అనాథగానే కనిపించాను. బలమైన స్త్రీ పాత్రలు చేశాను. అదే సమయంలో చాలా సున్నితమైన అమ్మాయిగానూ కనిపించాను. కానీ, రానురాను అలాంటి బలమైన క్యారెక్టర్లు నాకు టాలీవుడ్‌లో రాలేదు. గోవిందుడు అందరివాడేలే సినిమాలో నాకు సరైన ప్రాముఖ్యత లేదనిపించింది. మూవీ పూర్తయ్యాక నేను పోషించిన పాత్ర చూసుకుని నాకే ఇబ్బందిగా అనిపించింది. బాధపడ్డాను కూడా! దానికోసం నేను గొడవపడాలని, రచ్చ చేయాలని అనుకోలేదు. అందుకే.. గోవిందుడు అందరివాడేలే తర్వాత తెలుగు సినిమాలు చేయకూడదని నిర్ణయించుకుని టాలీవుడ్‌కు దూరంగా ఉన్నాను. అలా అని నాకు ఎవరిపైనా కోపం లేదు. సినిమాలో చాలా జరుగుతుంటాయి. దర్శకుడు ఓ సీన్ చేయమంటారు. తీరా అది అవసరం లేదనో, బాగోలేదనో దాన్ని ఎడిటింగ్‌లో తీసేస్తుంటారు. ఆ విషయాన్ని మాకు చెప్పరు. ఒక మాటైనా చెప్పకుండా మన సీన్, డైలాగులు తీసేస్తే బాధనిపిస్తుంది. దాన్ని నేను లైట్ తీసుకోలేను. బాధగా అనిపించడంతో తెలుగు సినిమా నుంచి తప్పుకుని ఇతర భాషల్లో చేశాను. మలయాళ మూవీ పులి మురుగన్(2016) తర్వాత నాకు పెళ్లయింది. అందుకే సినిమాలకు దూరంగా ఉన్నాను. చిన్నప్పుడు చదువుకే కేటాయించాను. పెద్దయ్యాక సినిమాలు చేశాను. ఇప్పుడు భార్యగా కుటుంబాన్ని చూసుకోవాలనుకున్నాను అని కమలినీ ముఖర్జీ చెప్పుకొచ్చింది.



# ‘గోలీసోడా’ డైరెక్టర్‌తో రాజ్ తరుణ్ మూవీ.. ట్రైలర్ రిలీజ్

‘గోలీసోడా’, గోలీసోడా–2 చిత్రాల దర్శకుడు,ప్రముఖ కెమెరామెన్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో గోలీసోడా ఫ్రాంఛైజీ లో భాగంగా గోలీసోడాలోని స్పిరిట్‌ను.. ఆ లెగసీని కంటిన్యూ చేస్తూ ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ద్విభాషా చిత్రగా తెరకెక్కుతోన్న ఈ సినిమాలో రాజ్ తరుణ్ కథానాయకుడు. ఆయన చిత్రంతో తమిళంలోకి ఎంట్రీ ఇస్తున్నారు. సునీల్, వేదన్, భారత్, అమ్ము అభిరామి, కిషోర్, జెఫ్రీరి, భరత్ శ్రీని, పాల డబ్బా, విజిత తదితరులు ఈ చిత్రంలో ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. రఫ్ నోట్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మాణంలో జరుపుకుంటోన్న ఈ చిత్రానికి వినాయక చవితి పర్వదినాన ‘గాడ్స్ అండ్ సోల్జర్’గా టైటిల్‌ని ఫిక్స్ చేసి ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్.. ప్రముఖ తమిళ కథానాయకులు విజయ్ సేతుపతి, విజయ్ ఆంటోని, ఆర్యలతో పాటు మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ తమ ఎక్స్ అకౌంట్ వేదికగా టైటిల్‌ను ట్వీట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. దర్శకుడు విజయ్ మిల్టన్ మాట్లాడుతూ “ గోలీసోడాలోని రఫ్‌నెస్‌ను, న్యూ చాప్టర్‌లో ఈ సినిమాలో ఆడియన్స్ చూడబోతున్నారు. ఈ టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ టీజర్‌తో మా సినిమాపై ఆడియన్స్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ పెరిగాయి. తప్పకుండా మా చిత్రం తెలుగు, తమిళ భాషల్లో అందరి అంచనాలను అందుకుంటుంది. ఈ సందర్భంగా మా టైటిల్ టీజర్‌ను తమ సోషల్ మీడియాలో షేర్ చేసి మమ్ములను సపోర్ట్ చేసిన అందరికి ధన్యవాదాలు’ అన్నారు. రాజతరుణ్, సునీల్, వేదన్, భారత్, అమ్ము అభిరామి, కిషోర్, జెఫ్రీరి, భరత్ శ్రీని, పాల డబ్బా, విజిత తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి శ్యామ్ సీఎస్ సంగీతం అందిస్తున్నాడు.



# ఇదేదో విచిత్రంగా ఉందిగా..
# ప్రభాస్ తండ్రిగా స్టార్ హీరో

ప్రభాస్ స్పీడ్ చూస్తుంటే మెంటలెక్కుతుంది.. ‘సలార్’, ‘కల్కి’ విజయాలతో ఊపు మీద ఉన్న రెబల్ స్టార్ గ్యాప్ లేకుండా వరుస సినిమాలతో అభిమానులను ఆనందపరిచేస్తున్నారు. భారీ హిట్‌లతో మంచి ఉత్సాహం అందిపుచ్చుకున్న ప్రభాస్ తన కెరీర్‌లో మరింత దూసుకుపోతున్నాడు. ‘సలార్’ విజయం, ఆ తర్వాత ‘కల్కి 2898 ఏ.డి.’ లాంటి పాన్–ఇండియా బ్లాక్‌బస్టర్ ప్రభాస్ ఖాతాలో చేరడంతో అభిమానుల ఆనందానికి కూడా అవధులు లేకుండా పోయాయి. కల్కి సినిమా రూ.1000 కోట్లకుపైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీలో సంచలనంగా నిలిచింది. ఇప్పుడు ప్రభాస్ ‘రాజా సాబ్’ అనే సినిమా కోసం షూటింగ్ చేస్తున్నాడు. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ ఎంటర్టైనర్‌లో ప్రభాస్ డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నాడు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ సినిమాను జనవరి 9న విడుదల చేయనున్నట్టు సమాచారం. రాజా సాబ్ తర్వాత ప్రభాస్ సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో ‘స్పిరిట్’ అనే సినిమాలో నటించనున్నాడు. ఇప్పటికే టైటిల్ ఫిక్స్ కాగా, ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ సినిమాపై ఇప్పుడో ఆసక్తికరమైన వార్త ఇండస్ట్రీలో హల్చల్ చేస్తోంది. స్పిరిట్‌లో ప్రభాస్ తండ్రి పాత్రలో మెగాస్టార్ చిరంజీవి కనిపించబోతున్నారని టాక్. స్పిరిట్ కథలో హీరో తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్టు సమాచారం. యానిమల్ సినిమాలో అనిల్ కపూర్ రణబీర్ తండ్రిగా ఎలా ఆకట్టుకున్నాడో గుర్తుండే ఉంటుంది. అలాగే స్పిరిట్‌లోనూ ఆ స్థాయిలో ఒక పవర్‌ఫుల్ ఫాదర్ రోల్ ఉండబోతుందని, ఆ పాత్ర కోసం చిరంజీవిని సంప్రదిస్తున్నారని ఇండస్ట్రీలో చర్చ. సందీప్ రెడ్డి వంగ ..చిరంజీవిని కలిసేందుకు ప్రయత్నిస్తున్నారట. మెగాస్టార్ ఒప్పుకుంటే ఇది టాలీవుడ్‌లోని మరో భారీ కలయికగా నిలిచే అవకాశం ఉంది. ఈ వార్తపై ఎలాంటి అధికారిక ప్రకటన అయితే లేదు. కానీ చిరు %–% ప్రభాస్ లాంటి ఇద్దరు స్టార్‌లను ఒకే ఫ్రేమ్‌లో చూడాలనేది అభిమానుల కల. ఈ వార్త నిజమైతే, స్పిరిట్ సినిమాపై ఆసక్తి మరింత రెట్టింపు అవుతుంది. ప్రస్తుతం చిరంజీవి .. విశ్వంభర, మన శంకర్ వర ప్రసాద్ గారు చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇందులో విశ్వంభర వచ్చే ఏడాది సమ్మర్‌కి రానుండగా, మన శంకర్ వరప్రసాద్ గారు సంక్రాంతికి రానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com